RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 262 పేజీలు : 8 వెల: రూ : 2 గురువారం ,8 - ఫిబ్రవరి 2024

# అమెరికాలో తెలుగు విద్యార్థులపై దాడులు..

## స్పందించిన సీఎం రేవంత్



హైదరాబాద్ : అమెరికాలో తెలుగు విద్యార్థులపై దాడులపై సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. హైదరాబాద్‌కు చెందిన సయీద్ మజ్హర్ అలీపై నలుగురు దుండగులు దాడి చేయడం తీవ్ర కలతకు గురి చేసిందన్నారు. ఇటీవలే ఓహియోలో బీ శ్రేయాష్ రెడ్డిపై కూడా దాడి చేయడంతో అతను మృతి చెందిన సంగతి తెలిసిందే. ఇలా వరుసగా తెలుగు విద్యార్థులపై దాడులు జరగడం ఆందోళనను కలిగిస్తుందన్నారు. తెలుగు విద్యార్థుల భద్రతపై తమ ఆందోళనను అమెరికాకు తెలపాలని విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌కు సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. అమెరికాతో పాటు ఇతర దేశాల్లో విద్యను అభ్యసిస్తున్న తెలుగు విద్యార్థుల కోసం ప్రత్యేక హెల్ప్ డెస్కును తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రజలు ఎక్కడున్నా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# రూ.2.86 లక్షల కోట్లతో ఏపీ బడ్జెట్



అమరావతి, ఫిబ్రవరి 7: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టింది. ఎన్నికల ఏడాది కావడంతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను%ా% ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రవేశపెట్టారు. మొత్తం రూ. 2.86 లక్షల వ్యయ అంచనాలతో ఈ బడ్జెట్‌ను రూపొందించారు. ఇందులో రెవెన్యూ వ్యయం రూ. 2,30,110 41 కోట్లు కాగా%ా% మూలధన వ్యయం రూ. 30,530.18 కోట్లుగా ప్రతిపాదించారు. అలానే.. బడ్జెట్‌లో రెవిన్యూ లోటును రూ. 24,758. 22 కోట్లుగా చూపారు. ద్రవ్య లోటును రూ. 55,817.50 కోట్లుగా చూపారు. జీఎస్డీపీలో ద్రవ్య లోటు 3.51 శాతంగా తెలిపారు. అలానే.. రెవిన్యూ లోటు 1.56 శాతంగా తేలింది. ఐదేళ్ల పాలనలో అద్భుతమైన విజయాలు సాధించగలిగామన్నారు ఏపీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్. ఏడు అంశాల ఆధారంగా బడ్జెట్‌ను రూపకల్పన చేశామన్నారు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, సుపరిపాలన, సామర్థ్య ఆంధ్ర, మన మహిళా మహారాణుల ఆంధ్ర, సంపన్నుల ఆంధ్ర, సంక్షేమ ఆంధ్ర, భూభద్ర ఆంధ్ర, అన్నపూర్ణ ఆంధ్ర అనే 7 అంశాల ఆధారంగా బడ్జెట్ రూపొందించామన్నారు. గత ఐదేళల్లో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలతో పాటుగా సాధించిన విజయాలను ప్రసంగంలో ప్రస్తావించారు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్. 2018-19 సంవత్సరంలో రాష్ట్ర వ్యవసాయ రంగ సమ్మిళిత వార్షిక వృద్ధి రేటు 8.3 శాతంతో 12వ స్థానంలో ఉండగా.. ఇప్పుడు రాష్ట్రం 13% వ్యవసాయ రంగ సమ్మిళిత వార్షిక వృద్ధి రేటుతో 6వ స్థానంలో ఉంది. వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకాన్ని రైతులందరికీ వర్తింపచేసిన మొదటి, ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. రైతుభరోసా ద్వారా 33వేల కోట్ల ఆర్థిక సాయం రైతులకు అందిందన్నారు మంత్రి బుగ్గన.

# ఢిల్లీకి పవన్ కల్యాణ్.. చంద్రబాబుతో కలిసి బీజేపీ పెద్దలతో భేటీ..



అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఏపీలో రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారుతున్నాయి. ఇప్పటికే టీడీపీ, జనసేన పొత్తులపై ఏకాభిప్రాయానికి వచ్చాయి. చంద్రబాబు, పవన్ కల్యాణ్ కూడా సీట్ల పంపకాలపై చర్చలు జరిపారు. ఈ క్రమంలోనే భారతీయ జనతా పార్టీ కూడా పొత్తులపై తుది నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమైంది. టీడీపీ-జనసేనతో పొత్తుపై బీజేపీ గురువారం నిర్ణయం తీసుకోనుంది. దానిలో భాగంగా.. బీజేపీ హైకమాండ్ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఢిల్లీకి రావాలన్న సూచనతో ఆయన ఢిల్లీకి చేరుకున్నారు. ఈ క్రమంలోనే జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు కూడా బీజేపీ అధిష్టానం నుంచి పిలుపువచ్చినట్లు సమాచారం.. దీంతో పవన్ హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరారు. మంగళగిరి కేంద్ర కార్యాలయం నుంచి హుటాహుటిన కార్యక్రమం ముగించుకుని గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకున్న పవన్ కల్యాణ్ ఢిల్లీకి బయలుదేరినట్లు తెలుస్తోంది. అయితే, గురువారం చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఇద్దరు కలిసి బీజేపీ పెద్దలలో భేటీ అయ్యే అవకాశం ఉంది. ఢిల్లీ టూర్‌లో భాగంగా.. చంద్రబాబు, పవన్ కల్యాణ్.. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ కానున్నారు. ఈ సందర్భంగా ఏపీలో రాజకీయ పరిస్థితులు.. టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తులపై అమిత్‌షాతో చర్చించనున్నారు. పొత్తులపై ఇప్పటికే ఏపీ బీజేపీ నేతలను ఆరా తీసిన అమిత్ షా.. పొత్తు అవసరాలు, పార్టీ నేతల అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ క్రమంలోనే.. మూడు పార్టీలకు మేలు జరిగేలా పొత్తులు ఉండేలా.. బీజేపీ నేతలు అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు. దీంతోనే చంద్రబాబు.. ఆ తర్వాత పవన్ కల్యాణ్ కు ఢిల్లీ రావాలని బీజేపీ అధిష్టానం సూచించినట్లు తెలుస్తోంది. ఈ భేటీలో కీలకంగా టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య సీట్ల పంపకాలు.. రాజకీయ అంశాల గురించి చర్చకు వచ్చే అవకాశముందని సమచారం కాగా.. చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భాగంగా టీడీపీ ఎంపీ ఇంటికి వెళ్లారు. అక్కడే టీడీపీ ఎంపీలతో భేటీ అయ్యారు. ఇటీవల వైసీపీ నుంచి బయటికి వచ్చిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కూడా చంద్రబాబు ఉన్న ఇంటికి వచ్చి భేటీ అయ్యారు. ఎంపీ లావు టీడీపీలో చేరాలని ప్రయత్నిస్తున్న నేపథ్యంలో .. తాజా భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది.

# ఫిబ్రవరి 12న ఏపీ డీఎస్సీ-2024 నోటిఫికేషన్ విడుదల..

## డీఎస్సీకి ముందే టెట్ పరీక్ష




అమరావతి, ఫిబ్రవరి 7: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిరుద్యోగులకు జగన్ సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. ఫిబ్రవరి 12న డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. జూన్ నాటికి పోస్టింగ్‌లు పూర్తి చేస్తామని, పదవీ విరమణ వయసు పెంపుతో ఖాళీల భర్తీ ప్రక్రియ ఆలస్యం అయిందని పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ బుధవారం (ఫిబ్రవరి 7) తెలిపారు. ఈ నోటిఫికేషన్ కింద ఏప్రిల్ 31 వరకూ ఉన్న ఖాళీలను భర్తీ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. 2018 డీఎస్సీకి ఉన్న నిబంధనలు అన్నీ ఫాలో అవుతున్నామని అన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలైన తర్వాత ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఫిబ్రవరి 22వ తేదీ వరకు కొనసాగుతుందని అన్నారు. ఫిబ్రవరి 21 వరకూ ఫీజు చెల్లింపునకు అవకాశం ఉంటుందని తెలిపారు. మార్చి 5 నుంచి హాల్ టిక్కెట్లు డౌన్ లోడ్ చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నాం అని అన్నారు. ఈ సారి డీఎస్సీ పరీక్షలు ఆన్‌లైన్ నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ముందే ప్రకటించింది. ఆ మేరకు మార్చి 15 నుంచి 30 వరకూ ఆన్‌లైన్ లో పరీక్షలు ఉంటాయని తెలిపారు. రోజుకు రెండు షిఫ్టుల ప్రకారం రెండు పూటలా పరీక్షలు నిర్వహిసామన్నారు. 2018 సిలబస్ ప్రకారమే పరీక్షలు ఉంటాయని స్పష్టం చేశారు. డీఎస్సీ ఫలితాలు ఏప్రిల్ 7న విడుదల చేస్తామని వివరించారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు %ఎంవ.ఖజూ ప్రశీజ.ఱఅ% వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. జనరల్ కేటగిరీ అభ్యర్థులకు గరిష్ట వయోపరిమితి 44 ఏళ్ళుగా నిర్ణయించారు. రిజర్వ్ కేటగిరీ అభ్యర్థులకు మరో ఐదేళ్లు వయోపరిమితి పెంచినట్లు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ సురేశ్ కుమార్ పేర్కొన్నారు. డీఎస్సీకి ముందే టెట్ పరీక్ష.. : పాఠశాల విద్యాశాఖ ఈ సందర్భంగా పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ టెట్ పరీక్షకు సంబంధించిన వివరాలను కూడా వెల్లడించారు. %ఖూజ% కంటే ముందు %ుజు% పరీక్ష నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఫిబ్రవరి 8 న %ుజు% నోటిఫికేషన్ విడుదల అవుతుంది. ఇక అదే రోజు నుంచి దరఖాస్తులు స్వీకరణ కూడా ప్రారంభం అవుతుంది. ఫిబ్రవరి 18 వరకూ ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించి, ఫిబ్రవరి 27 నుంచి మార్చి 9 వరకూ %ుజు% పరీక్షలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. మార్చి 14 న టెట్ ఫలితాలు విడుదల చేస్తారు. ఫలితాలు వెలువడిన మరుసటి రోజు నుంచి అంటే మార్చి 15 నుంచే డీఎస్సీ దరఖాస్తు స్వీకరణ ప్రారంభం అవుతుంది. ఈ మేరక డీఎస్సీ, టెట్ పరీక్షల షెడ్యూల్‌ను డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ సురేశ్ కుమార్ విడుదల చేశారు.

# ఫిబ్రవరి 16వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి



అడ్డగూడూరు(వాస్తవ తెలంగాణ): యాదాద్రి జిల్లా అడ్డగుడూర్ మండల కేంద్రంలోని స్థానిక అంబెడ్కర్ చౌరస్తా దగ్గర సమ్మె కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా బొల్లు యాదగిరి మాట్లాడుతూ ఫిబ్రవరి 16వ తేదీ న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ సామాన్య ప్రజల కార్మిక కర్షక హక్కులపై దాడి చేస్తుందని మాటల్లో జాతీయత ఆచరణలో విదేశీ జపం చేస్తుందని దేశానికి ఆర్థిక వనరులు సమకూర్చే ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడిదారులకు కారు చౌకగా అమ్మేస్తూ పేదలకు ఉపయోగపడే స్కీం లను ప్రైవేటీకరిస్తున్నదని కార్మిక వర్గం ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న 29 చట్టాలను నాలుగు కోడులుగా మార్చి కార్మికులను కట్టు బానిసలుగా మార్చింది సంఘం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు కాలరాస్తుందని మరొక పక్కా కార్పొరేట్ మతతత్వ విధానాలకు దూకుడుగా అమలు చేస్తూ అని అన్నారు అందుకే ఈనెల దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బందును నిర్వహిస్తున్నట్లు అన్నారు. 1 మధ్యాహ్న భోజన పథకాన్ని ఎత్తివేసి పేద పిల్లలకు ఆకలి కేకల్లోకి నెట్టే బిజెపి ప్రభుత్వం దుర్మార్గాలకు కళ్లెం వేయాలని కార్మికులుగా గుర్తించి కనీస వేతనం 26 వేల రూపాయలను అమలు ఉద్యోగ భద్రతను కాపాడుకోవడం కోసం దేశవ్యాప్త సమ్మె చేస్తున్నట్లు అన్నారు. కేంద్రం స్కీం లను బడ్జెట్ తగ్గించద్దని స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని నూతన జాతీయ విద్యా విధానం 2022 చట్టాన్ని రద్దు చేయాలి గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలి అవసరమైన గ్యాస్ ను సబ్సిడీ ఇవ్వాలని గుర్తింపు కార్డులను ఇవ్వాలని ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని అదేవిధంగా దేశవ్యాప్తంగా పని చేస్తున్నటువంటి కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలను అమలు చేసి గుర్తింపు కార్డు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కనీస వేతనం ఇవ్వాలని తో పాటు గుర్తింపు కార్డులు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని నిరసిస్తూ జరిగే సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వల్లంభట్ల శ్రీనివాస్ రావు,బుర్రు. అనిల్ కుమార్, గుడెపు ఎల్లయ్య,రామస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలుపుకున్న రజితాపరమేశ్వర్ రెడ్డి





**-కురుమనగర్ లో రేషన్ షాపు ప్రారంభం**

ఉప్పల్, ఫిబ్రవరి 7 ( వాస్తవ తెలంగాణ ):ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీలను నెరవేరుస్తున్నట్లు ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఇక్కడి మూడు కాలనీ వాసులకు రేషన్ షాపును అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు.ఉప్పల్ డివిజన్ లోని కురుమనగర్ లో రేషన్ షాపును రజిత రెడ్డి బుధవారం ప్రారంభించారు. సర్దుబాటులో భాగంగా కురుమనగర్ లో రేషన్ దుకాణాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇదే విధంగా డివిజన్ లోని అన్ని కాలనీలోని లబ్దిదారులకు ఇబ్బంది లేకుండా రేషన్ షాపులను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్ యాదవ్ ,గోవింద్ కుమార్ ,కుమార స్వామి ,మాశెట్టి రాఘవేందర్ ,హనుమంత్ రాంచందర్ ,సుధాకర్ రెడ్డి ,సత్యనారాయణ చారి ,యాదగిరి ,మేడి సతీష్ ,రవీందర్ ,అక్కు రవి ,శివ యాదవ్ ,రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

# బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ





చిలుకా నగర్, ఫిబ్రవరి 7 ( వాస్తవ తెలంగాణ ):బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ జన్మదిన సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , మహిళా విద్యార్థి , ఆటో యూనియన్ నేతలు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి కుమారుడు చామకూర భద్ర రెడ్డి, 25 కాలనీల సంక్షేమ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు ప్రతినిధులు, అభ్యుదయ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు, ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ భోగా ప్రకాష్ , వారి సిబ్బంది రాష్ట్ర నాయకులు బన్నాల ముదిరాజ్ ను ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ వారి జన్మదిన సందర్భంగా అభ్యుదయ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ వారికి క్యారం బోర్డ్స్ ను అందజేశారు. సీనియర్



సిటిజన్స్ ఇటీవల వారికి భవనం కేటాయింపజేసిన సందర్భంగా వారి కోరిక మేరకు పుట్టిన రోజు సందర్భంగా క్యారం బోర్డ్స్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్





మౌలాలి, ఫిబ్రవరి 7 ( వాస్తవ తెలంగాణ ):మీర్ పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని మంగాపురం వేంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ పరిశీలించారు. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేసి కాలనీవాసులకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ రూప, ఏ.ఈ. స్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ చారి, కాలనీ అధ్యక్షులు అశోక్ రెడ్డి, కనకయ్య, సురేష్ బాబు, సాయి కుమార్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓట్లు వద్దనుకుంటే ఎల్ ఆర్ ఎస్ బలవంతంగా వసూల్ చేయండి

**-నారగౌనీ ప్రవీణ్ కుమార్, అధ్యక్షులు**
**తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్**

ఉప్పల్, ఫిబ్రవరి 7 ( వాస్తవ తెలంగాణ ):గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఎల్ ఆర్ ఎస్ ఉంటేనే రిజిస్ట్రేషన్ చేస్తామని ఎల్ ఆర్ ఎస్ లేని ప్లాట్ల రిజిస్ట్రేషన్ లు బంధు చేయడం జరిగిందని తెలంగాణ రియల్ టవర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నారగోని ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఉన్న తెలంగాణ రియల్టర్స్ ఎల్ ఆర్ ఎస్ ను రద్దు చేయాలని ధర్నాలు చేయడం తో బాటు,ఇందిరాపార్క్ వద్ద ధర్నాకు 10, వేల మంది రావడంతో అప్పటి ప్రభుత్వం వెనకకు తగ్గి ఎల్ ఆర్ ఎస్ లేకున్నా రిజిస్ట్రేషన్ లు చేయడం మొదలు పెట్టిందని నారగోని ప్రవీణ్ కుమార్ వెల్లడించారు, సుమారు 26 లక్షల మంది ధరకాస్తు దారులకు ఉపశమనం కలిగింది, దశాబ్దాల క్రితం ప్రజలు కొనుక్కున్న ప్లాట్ల కు ఎల్ ఆర్ ఎస్ కట్టమనడం సమంజసం కాదనీ స్పష్టం చేశారు. ఎల్ ఆర్ ఎస్ కడితే ప్లాట్లు లీగల్ అవుతాయి లేకుంటే లీగల్ కావు అనే ప్రచారం చేశారని అలాంటప్పుడు రుపాయో రెండు రుపాలో తీసుకొని రెగ్యులరైజ్ చేయండని చేయండని, ప్రజలు గ్రామ పంచాయితీ లేఅవుట్లలో ప్లాట్లు కొనడానికి ముఖ్య కారణం తక్కువ ధర ఉంటాయి. గ్రామ పంచాయితీ సెక్రటరీ,సర్పంచ్ సంత కాలతో బాటు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ లో రిజిస్ట్రేషన్ చేశారని ప్రవీణ్ కుమార్ వివరించారు. ఈ రిజిస్ట్రేషన్ లకు ఫీజు కూడా చెల్లించారు,చాలా ప్లాట్లు పలు మార్లు రిజిస్ట్రేషన్ లు అయినవి, ప్రభుత్వానికీ ఆదాయం



కావాలనుకున్న పుడల్లా ఎల్ ఆర్ ఎస్ ను ముందుకు తీసుక వస-న్నారనీ ,ప్రజల వద్ద పైసలు ఉన్నపుడు లేదా? ఇంటి పర్మిషన్ కు వెళ్ళినప్పుడు ఎల్ ఆర్ ఎస్ కడతారని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఇంటి పర్మిషన్ కోసం వెళ్ళితే ఎల్ ఆర్ ఎస్ వసూల్ చేస్తున్నారు. కావున ప్రభుత్వం బలవంతపు వసూళ్ల కు పాలు పడితే 26 లక్షల దరఖాస్తు దారులు భవిష్యత్ లో జరగబోవు ఎన్నికలలో ఈ ప్రభుత్వానికీ ఓటు వేయరని నారగోని ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశా-రు.

# పేకాట ఆడుతు పట్టుబడిన ఏడుగురు అరెస్టు స్థానిక ఎస్ఐ వెంకట్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ ఫిబ్రవరి 07 వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గంలో రాయికోడ్ మండలం పరిధిలో కంజమాల్ పూర్ గ్రామ శివారులో బుధవారం పేకాట ఆట స్థలంపై పోలీసులు దాడులు నిర్వహించారు.గ్రామంలోని ఒక పాత ఇంట్లో పేకాట అడుతంన్నారన్న సమాచారంతో దాడులు నిర్వహించిన పోలీస్ ఏడుగురిని అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్ఐ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.వారి నుండి 11700 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు సూచించారు.అనంతరం ఎస్ఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... ఇంకా పై ఎవరైనా పేకాట ఆడితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని ఎస్ఐ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

# ఎన్నికల కోడ్ రాకముందే ముందస్తు ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనుల ప్రతిపాదనలు రూపొందించాలి





**-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

ఉప్పల్, ఫిబ్రవరి 7 ( వాస్తవ తెలంగాణ ):పార్లమెంటు ఎన్నికల కోడ్ రాకముందే ప్రణాళిక బద్ధంగా ముందస్తు అభివృద్ధి పనులకు అవ-సరమైన ప్రతిపాదనలు రూపొందించి పనులను చేపట్టాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం ఉప్పల్ కౌన్సిల్ హాల్ లో జరిగిన ఉప్పల్ సర్కిల్ అభివృద్ధి సమీక్ష సమావేశం లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో చిలుకా నగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్, హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, రామంతపూర్ కార్పోరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు, ఎమ్మార్వో వెంకట నరసింహారెడ్డి, ఈ ఈ నాగేందర్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అశోక్, మండలి జీఎం సంతోష్ కుమార్, ఇంజనీరింగ్, ఎంటమాలజీ టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ వస్తే మూడు నెలల పాటు పనులు చేపట్టే అవకాశం ఉండదని ప్రజలకు ఇబ్బంది కావద్దని ముందస్తు సూచనలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తాను ఒకప్పుడు కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయానని, తన అన్న బండారి రాజిరెడ్డి ఉప్పల్ ఎమ్మెల్యేగా పని చేశారని, ప్రస-్తుతం బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని, ఎమ్మెల్యేలు, మంత్రులు పార్టీలు, ప్రభుత్వాలు మారుతూనే ఉంటాయని ప్రజల అభివృద్ధి కోసం సమన్వయంగా పనిచేయాల్సిన అవసరం ఉందని సూచించారు. అధికారులు అవసరమైన ప్రతిపాదనలు తీసుకువస్తే అందుకు సంబంధించిన మంత్రుల దగ్గరికి తాను సమస్యలను, ప్రతిపాదనలను తీసుకెళ్లి అభివృద్ధికి నిధులను తీసుకొని వస్తానని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఆప్త మిత్రుడని స్పష్టం చేశారు. కాబోయే వేసవికాలం పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అధికారులు మూడు నెలల పాటు చేపట్టే పనులను ముందస్తుగా ప్రణాళిక బద్ధంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. హబ్సిగూడ క్యాంపులు 2,3,4 వాసులకు మంచినీరు సరఫరా చేయాలని జలమండలి జిఎం సంతోష్ కుమార్ కు సూచించగా అందుకు స్పందించి సరఫరా చేస్తామని స్పష్టం చేశారు. కార్పొరేటర్లు కక్కిరేణి చేతన హబ్సిగూడ ప్రాంతంలోని ప్రభుత్వ స్థలానికి బోర్డు ఏర్పాటు చేయాలని మూడు సంవత్సరాలుగా అధికారులు దృష్టికి తీసుకువస్తున్న స్పందించడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే ఎమ్మెల్యే టౌన్ ప్లానింగ్ అధికారులను వెంటనే ప్రభుత్వ స్థలం అని బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. రామంతపూర్ కార్పోరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు రామంతపూర్ చిన్న చెరువు చెత్తాచెదారంతో నిండిపోయి దుర్గంధంగా మారిపోతుందని, కరెంటు పోల్స్ వేశారు గాని హైమార్ట్ లైట్లు ఫిట్టింగ్ చేయలేదని , కెసిఆర్ కాలనీకి మంచినీరు సరఫరా చేయాలని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే కార్పొరేషన్ సూచించిన పనులను పూర్తి చేసేందుకు అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతగా అభిమానాలు చేస్తున్న ఇళ్ల యజమానులు ఇంటిముందు రాంపులను రోడ్డుమీదికి కడుతూ ప్రజలకు ఇబ్బందికరంగా మారుతున్న విషయాన్ని టౌన్ ప్లానింగ్ అధికారులు పరిగణంలోకి తీసుకొని వాటిని తొలగించాలని ఎమ్మెల్యే టౌన్ ప్లానింగ్ అధికారులకు సూచించారు. అధికారులు ఆదివారం రోజు కూడా ప్రజల నుంచి వచ్చే ఫోన్లను తప్పకుండా ఎత్తి మాట్లాడాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అధికారులకు సూచించారు.

# కౌన్సిల్ సమావేశాన్ని వెంటనే నిర్వహించండి

**-మేయర్ కు సూచించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**



ఉప్పల్, ఫిబ్రవరి 7 ( వాస్తవ తెలంగాణ ): నగర అభివృద్ధి జరగాలంటే కౌన్సిల్ సమావేశాలను తరచుగా నిర్వహించాలని ఉప్పల్ కార్పొరేటర్ మందుమూల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కౌన్సిల్ సమావేశం అంటేనే నగర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా గుర్తు చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, చేపట్టాల్సిన కార్యక్రమాలను, ఇతర అన్ని రకాల సమస్యల పరిష్కారానికి కౌన్సిల్ సమావేశాలు ఎంతో దోహదపడతాయన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 2 నెలలు నిండక ముందే రెండోసారి అసెంబ్లీ సమావేశాలకు ఏర్పాట్లు జరుగుతున్న విషయాన్ని గుర్తు చేశారు. కౌన్సిల్ సమావేశాలపై నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో రజిత రెడ్డి మాట్లాడారు. కౌన్సిల్ సమావేశాలను సకాలంలో ఏర్పాటు చేయకపోవడంతో జరుగుతున్న నష్టాలను, ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి రజిత పరమేశ్వర్ రెడ్డి గుర్తు చేయడం జరిగింది. కౌన్సిల్ సమావేశాలను ఏర్పాటు చేసేందుకు ఎందుకు భయపడుతున్నారంటూ సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికైనా కౌన్సిల్ సమావేశాలను ఏర్పాటు చేసి ప్రజా సమస్యల పరిష్కారం చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించాలని సూచించడం జరిగింది.

# కేంద్ర మంత్రులను కలిసిన ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



ఆర్మూర్, ఫిబ్రవరి 07 వాస్తవ తెలంగాణ న్యూస్: ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఢిల్లీ లో పలువురు కేంద్ర మంత్రులను కలవడం జరిగింది.కేంద్రం గ్రామీణ ప్రాంతాల కోసం మహాత్మా గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయ్మెంట్ గ్యారంటీ స్కీమ్ పథకం ద్వారా నిధులు రాష్ట్రానికి ఇస్తే వాటిని రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుంది అని ఢిల్లీ లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కి తెలంపడం జరిగింది. రాష్ట్ర అభివృద్ధి కోసం నిధులు కేంద్రం ఇచ్చిన వాటిని సరైన విధంగా ఉపయోగించడం లేదు అని



అన్నారు కలిసిన వారిలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,పయల్ శంకర్,పాల్వాయి హరీష్ తదితరులు పాల్గొన్నారు

# రాళ్ళకత్వ గ్రామంలో ఆర్టీసీ బస్సుకు ప్రమాదం

**-ప్రయాణికులకు గాయాలు**
**-పరామర్శించిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి : కాట శ్రీనివాస్ గౌడ్**

జిన్నారం, వాస్తవ తెలంగాణ న్యూస్:పటాన్ చెరు నుండి నర్సాపూర్ వెళ్ళే ఆర్టీసీ బస్సు ప్రమాదవశాత్తు రాళ్ళకత్వ గ్రామంలో యాక్సిడెంట్ కు గురవ్వడం జరిగింది. బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు తీవ్ర గాయాలు కావడంతో వారిని పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న లిపటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో గాయపడిన ప్రయాణికులను పరామర్శించి వారిని అధైర్యపడోద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.



ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి , జిన్నారం మండల అధ్యక్షుడు కృష్ణ పాల్గొన్నారు.

# ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం అందించాలి





జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం రాళ్లకత్వ బస్సు ప్రమాద ఘటన విషయం తెలుసుకున్న నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. కార్యక్రమంలో జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, వడ్డే కృష్ణ, బాధితులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి పదహారు న పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయండి.ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ.టి.శ్రీనివాస్ ఐ ఎఫ్ టి యు జాతీయ ప్రధాన కార్యదర్శి

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా, కేంద్రంలోని బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వ రైతు మరియు కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా గ్రామీణ బంద్ మరియు పారిశ్రామిక సమ్మెకు 10 కార్మిక సంఘాలతో కలిసి సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) పిలుపునిచ్చిందని ఐ ఎఫ్ టి యు జాతీయ ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్ అన్నారు. దేశవ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని మార్క్స్ భవన్ లో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కార్యాలయం నందు పోస్టర్ ను ఆవిష్కరించారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న మత తత్వ విధానాలు, ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టి శ్రీనివాస్, ఐ ఎఫ్ టి యు జాతీయ ఉపాధ్యక్షులు బి.ప్రదీప్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఆర్భాటంగా ప్రకటించినా, పేదలు తదితరుల బ్యాంకు ఖాతాల్లోకి రూ. 15 లక్షలు జమచేస్తున్నప్పటికీ, దశాబ్ద కాలంగా సాగుతున్న బీజేపీ ప్రభుత్వ పాలనలో ప్రజల ప్రాథమిక సమస్యలను పెద్దగా పరిష్కరించకపోగా, వాస్తవం మాత్రం అలాంటి వాగ్దానాలకు ద్రోహం చేస్తోందని అన్నారు. యాభై ఏళ్ల క్రితం కంటే నిరుద్యోగం అత్యధికంగా ఉంది. గత పదేళ్లలో "అచ్చే దిన్", "మెరుస్తున్న భారతదేశం" అనే చర్చ వాస్తవ వాస్తవాల వెలుగులో క్రూరమైన జోక్‌గా మారిందన్నారు. శ్రామిక ప్రజల నిజమైన వేతనాలు 20% పడిపోయాయి మరియు ధరల పెరుగుదల ఈ కాలంలో అపూర్వమైనదగా ఉందన్నారు. కార్మికుల వేతనాలను తగ్గించే సాధనంగా, ప్రైవేట్ మరియు ప్రభుత్వ రంగాలలోని సాధారణ శ్రామిక శక్తిని తాత్కాలిక కార్మికులు అధికం చేయడంతో కాంట్రాక్ట్ లేదా ఔట్‌సోర్సింగ్‌పై ఉద్యోగాలు చేయడం ఆనవాయితీగా మారిందన్నారు. స్వచ్ఛంద, స్కీమ్, గిగ్ మొదలైన వాటిని పేర్కొనడం ద్వారా కార్మికులకు హోదా మరియు వేతనాలు నిరాకరించబడ్డాయని ఆవేదన వ్యక్తంచేశారు .ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణతో కార్పొరేట్ రంగం సేవలో ఒక విధానంగా, కాంట్రాక్టు కార్మికుల ఉపాధి వైపు డ్రైవ్ మరింత ఉధృతం చేయబడింది. నేల వేతనాన్ని ప్రవేశపెట్టడం ద్వారా వేతన నియమావళి ద్వారా %దీభీ% ప్రభుత్వం కనీస వేతనాన్ని తగ్గించడానికి ప్రయత్నిస్తోంది మరియు కార్మికులను మరింత నిరుత్సాహానికి గురిచేస్తోందని



అన్నారు. "నవరత్నాలు", లాభదాయక యూనిట్లతో సహా అన్ని %ూాఖ%లు ఆర్థిక మంత్రి ప్రకటించినప్పుడు బిజెపి ప్రభుత్వం తన ఉద్దేశాన్ని స్పష్టం చేసింది. కొద్దిమంది మినహా ప్రైవేటీకరించబడుతుంది. జాతీయ బ్యాంకులు కూడా ఈ విధానానికి లక్ష్యంగా మారాయి. ప్రభుత్వ ఆస్తులను మోనటైజేషన్ చేయడం అనేది ప్రైవేటీకరణకు మరో పేరు. శ్రామిక వర్గాన్ని మరింత దోచుకోవడానికి మరియు కష్టపడి సాధించుకున్న హక్కులను అణిచివేసేందుకు, దేశంలోని కార్పొరేట్ రంగానికి మరియు విదేశీ పెట్టుబడికి ప్రయోజనం చేకూర్చేందుకు ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందన్నారు. ఉద్యోగుల %ూఖీ% కార్పొరేట్ దోపిడీకి తెరిచి ఉంది మరియు %ూూా% ని పునరుద్ధరించడానికి ప్రభుత్వం నిరాకరించింది. %జూూ% స్థానంలో. ఇప్పుడు ప్రభుత్వం ఇజ్రాయెల్‌ను పాలస్తీనా కార్మికుల స్థానంలో యుద్ధ ప్రాంతానికి తీసుకెళ్లేందుకు, నిరుద్యోగంతో ఎలాగైనా నలిగిపోయిన భారతీయ కార్మికులను రిక్రూట్ చేసుకోవడానికి అనుమతిస్తోంది. ప్రస్తుత ప్రమాదకరమైన రాజకీయ దృష్టాంతంలో, బిజెపి ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికవర్గం ఒకే గొంతుకలో లేవాలి మరియు ఈ పనిలో భాగంగా ఫిబ్రవరి 16న పారిశ్రామిక సమ్మె చేయాలని కార్మికవర్గానికి పిలుపునిస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అర్ .జనార్ధన్,ఉపాధ్యక్షులు అరుణ, దాసు, ఐ .కృష్ణ, భుమేనేశ్వర్ సహాయ కార్యదర్శులు భూమయ్య,వెంకన్న, గంటా నాగయ్య, వై. గీత ,కోశాధికారి సారంగపాణి రాష్ట్ర కమిటీ సభ్యులు నరేష్, బ్రహ్మానందం,సూర్య శివాజీ,మల్లయ్య, నాగేశ్వరరావు,శ్రీనివాస్, లింగ్యా, ఐ.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నల్లవల్లిలో బిజెపి పల్లెకు పోదాం అభియాన్





గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు మరియు కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి పిలుపుమేరకు సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి ఆదేశాల మేరకు పల్లెకు పోదాం పదండి అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నల్లవల్లి గ్రామంలో తిరుగుతూ రైతులను, వ్యవసాయ కులీలను, యువతను, వృద్ధులను, స్వయం సహాయక సంఘాల మహిళలను, ఉపాధ్యాయులను, అంగన్వాడీ మరియు ఆశాలను కలసి సంభాషించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లవల్లి గ్రామ ప్రవాసీ చెన్నంశెట్టి ఉదయకుమార్ శక్తి కేంద్ర ఇన్చార్జి రామ్ రెడ్డి బూత్ అధ్యక్షులు రాజశేఖర్, మనోజ్,ముత్యాలు గౌడ్ గ్రామ నాయకులు శేఖర్, మన్నే దేవేందర్, ప్రసాద్,శివ తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డి జిల్లా సదస్సు పేట ప్రభుత్వ ఆశయాల అనుగుణంగా పనిచేయాలి.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : సంగారెడ్డి జిల్లా, గ్రామపంచాయతీ పాలనలో ప్రత్యేక అధికారులు బాధ్యతలను పూర్తిగా అవగాహన చేసుకుని విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. బుధవారం మండలంలోని నంది కంది గ్రామంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. నేటి నుంచి 15 వరకు జిల్లాల్లోని గ్రామపంచాయతీలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించాలని స్పెషల్ ఆఫీసర్లకు సూచించారు ప్రభుత్వ ఆశయాల అనుగుణంగా పాలన కొనసాగించాలని అన్నారు.



# యానిమల్ కేర్ సెంటర్ ను సందర్శించిన ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ

కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ )కూకట్ పల్లి మునిసిపల్ :శేరిలింగంపల్లి శాసనసభ్యులు ఆరేకపూడి గాంధీ 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ బండలో యానిమల్ కేర్ సెంటర్ ను సందర్శించి వీధి కుక్కల కుటుంబ నియంత్రణ ఆపరేషన్ ప్రక్రియ గురించి మరియు యానిమల్ కేర్ సెంటర్ విది విధానాల గురించి సిబ్బంది తో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఈ యానిమల్ కేర్ సెంటర్ లో కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసి వాటిని వేరువేరు కెనాల్స్ లో పెట్టి నాలుగైదు రోజులు అబ్జర్వేషన్ లో ఉంచి వదిలిపెడుతున్నారని అన్నారు. యానిమాల్ కేర్ సెంటర్ ను పరిశుభ్రమైన వాతావరణంలో నిర్వహిస్తున్న సిబ్బందిని అభినందించారు. అలాగే ఇటీవల వీధి కుక్కల వల్ల జరిగిన దురదృష్టకర సంఘటనలను దృష్టిలో పెట్టుకొని సిబ్బంది మరింత అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు.



కార్యక్రమంలో కాశినాథ్ యాదవ్, శివరాజ్ గౌడ్, యానిమల్ కేర్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ సంఘం ప్రతినిధులను అభినందించిన కాంగ్రెస్ నేత సతీష్ రెడ్డి శేరి

కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) :కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రభాకర్ రెడ్డి నగర్, రామ్ రెడ్డి నగర్, మసీద్ గడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గెలిచినా అబ్దుల్ భాఖీకి సెక్రటరీ గా గెలిచిన ధత్తు ముదిరాజ్ కి, సీనియర్ సభ్యులు రామ్ రెడ్డికి కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ సంఘాల ప్రతినిధులు బస్తీ సమస్యల విషయంలో చొరవ తీసుకొని అభివృద్ధి కార్యక్రమాల్లో చేపడుతూ సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలని సూచించారు. అబ్దుల్ భాఖీ ని గెలుపుకోసం సహకరించిన రామ్ రెడ్డి, విష్ణు, రమేష్ విహారి తదితరులకి శుభాకాంక్షలు తెలియచేసారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బసిరెడ్డి బ్రహ్మానంద రెడ్డి, దేంది అరవింద్ రెడ్డి, కొమ్ము బాబు, మొయిజ్ అల్లాపూర్, నాగ మల్లీ తదితరులు పాలుగొ న్నారు.

# ఏఎస్ విద్యా విహార్ పాఠశాలలో ఉచిత యోగ శిక్షణను సద్వినియోగం చేసుకోండి

**-యోగా గురువు సరెడ్డి గారి బిక్షపతి రెడ్డి**

గుమ్మడిదల న్యూస్:ప్రతి ఒక్కరూ ఆరోగ్యమే మహాభాగ్యం కొరకు యోగ అభ్యాసం చేయాలని యోగ గురువు సరెడ్డి గారి బిక్షపతి రెడ్డి అన్నారు. ఏ ఎస్ విద్యావిహార్ ప్రైవేటు పాఠశాలలో 15 రోజుల నుండి ప్రతిరోజు యోగా శిక్షణ తరగతులు జరుగుతున్నాయని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని,ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. యోగా అనంతరం అమృత ఆహారం ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ శిక్షణ తరగతులు రకరకాల యోగ అభ్యసనాలు నేర్పడం జరుగుతుందని, బీపీ షుగర్ థైరాయిడ్, కొలెస్ట్రాల్, తదితర సమస్యలకు యోగ ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ ఉచిత యోగా శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొనాలని



పిలుపునిచ్చారు. శిక్షణ తరగతులకు సహకరిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు

# మల్కాజ్ గిరి ఎంపీగా పోటీకి అవకాశం ఇవ్వండి డాకారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) :మల్కాజ్ గిరి పార్లమెంట్ స్థానం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపీగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతూ సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాకారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి దరఖాస్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరుణంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు డిమాండ్ పెరిగింది. ఈ మేరకు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపీగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరడంతో ఆయన సానుకూలంగా స్పందించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేసేవారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించడంతో 50 వేల రూపాయల డిడి తీసి దరఖాస్తు ఔత్సాహిక పోటీదారులు దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఇందులో భాగంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాకారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తోందని ఇందులో భాగంగానే ఇటీవల జరిగిన సార్వత్రిక



ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ఆరు హామీలను హామీ ఇచ్చిన నేపథ్యంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సైతం 17 సీట్లలో 16 పార్లమెంట్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని దేశంలో సైతం అత్యధిక పార్లమెంట్ స్థానాలు గెలుపొంది రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# స్మశాన వాటిక కబ్జాదారులు ఎవరైనా సరే ఉపేక్షించేది లేదు ఎమ్మెల్యే గాంధీ



కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ )కూకట్ పల్లి మునిసిపల్ ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ అంబెడ్కర్ నగర్ లో గల హిందు స్మశానవాటికలో కొందరు కబ్జాదారులు రేకులతో ఫీనిసింగ్ వేసి స్మశానవాటిక స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారు విషయం తెలుసుకున్న శేరిలింగంపల్లి శాసనసభ్యులు ఆరేకపూడి గాంధీ స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి స్మశానవాటికను పరిశీలించి అక్రమంగా నిర్మిస్తున్న ఫీనిసింగ్ ను వెంటనే తొలగించాలని పోలీస్ శాఖ వారిని మరియు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కబ్జాదారులు ఎవరైనా సరే ఉపేక్షించేదిలేదని , వారిని చట్టపరంగా శిక్షించి తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గతంలో ఇదే స్మశానవాటికకు ప్రాథమిక సౌకర్యాలు కల్పించడానికి పునాది రాయి వేసి ఇనాగ్రషన్ చేశామని అన్నారు. అతి త్వరలో స్మశానవాటికకు ప్రహరి, అంతర్గత రోడ్లు, వాకింగ్ ట్రాక్ తో పాటు స్మశాన వాటికలో మొక్కలను పెంచి ఉద్యానవనం ఏర్పాటు చేసి అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అంతిమయాత్రలో కూడా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా స్మశానవాటికకు కావలిసిన అన్ని వసతులు చేకూర్చుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎల్లమ్మబండ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నలభై రెండవ డివిజన్ కార్పొరేటర్ బాల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ లో ధర్నా అనంతరం అడిషనల్ కలెక్టర్ మరియు కమిషనర్ కు వినతి పత్రం

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నలభై రెండవ డివిజన్ లో మేదరిబస్తి, కళ్యాణ్ నగర్ లోని మేకల మార్కెట్ ఏరియాల నందు సిసి రోడ్లు వేయుటకు గాను బుద్దె తిరుపతి అనే కాంట్రాక్టర్ టెండర్ దక్కించుకున్నాడు. పట్టణ ప్రగతి నిధుల ద్వారా మేదరిబస్తి సిసి రోడ్డుకు గాను 45 లక్షలు, మేకల మార్కెట్ సిసి రోడ్డుకు 15 లక్షలకు ఈ టెండర్ తీసుకొని సంవత్సర కాలం దాటింది. అయినా నేటి వరకు రోడ్డు పనులు చేపట్టలేదు. నలభై రెండవ డివిజన్ లో వ్యాపార సముదాయానికి ప్రధాన కేంద్రంగా ఉన్న మేదరిబస్తి, కళ్యాణ్ నగర్ లోని వ్యాపారస్తులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. సంబంధిత కాంట్రాక్టర్ ను నేను ఎన్నిసార్లు అడిగినా తను స్పందించడం లేదు. ఈ విషయమై నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులకు పలు మార్లు స్థానిక కార్పొరేటర్ గా నేను ఫిర్యాదు కూడా చేయడం జరిగింది. అయినా నేటి వరకు రోడ్ల నిర్మాణం చేపట్టటానికి కాంట్రాక్టర్ ఎలాంటి ఒత్తిడి తీసుకురావడం లేదు. ఫిర్యాదు చేసినా చర్యలు చేపట్టడం లేదు.నలభై రెండవ డివిజన్ వ్యాపారస్తులు, ప్రజల కష్టాలను దృష్టిలో వుంచుకొని మీరు జోక్యం చేసుకొని సదరు కాంట్రాక్టర్ వెంటనే రోడ్ల నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని లేదా సదరు కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టో పెట్టి, ఇట్టి పనుల కోసం వెంటనే టెండర్ రీకాల్ చేసి రోడ్లు త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టగలరని తమరిని కోరుతున్నాను.స్పందించిన అడిషనల్ కలెక్టర్ కార్పొరేటర్ తమ రోడ్డు



సమస్యలు తీర్చాలని చేసిన ధర్మ ధర్నాకు కలెక్టర్ స్పందించి వినతిపత్రం తీసుకొని సంబంధిత అధికారులకు ఆ యొక్క కాంట్రాక్టర్ ను వెంటనే బ్లాక్ లిస్టులో చేర్చి ఆ యొక్క పనులను రీ కాల్ చేసి పనులు త్వరగా ప్రారంభించాలని కమిషనర్ గారిని సంబంధిత అధికారులను ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో 42 డివిజన్ వాసులు మొలుగూరి శంకరయ్య, సదానందం, మెరుగు గట్టయ్య, మొగిలి మల్లేష్, స్వామి, సోమిని రాజయ్య, ఉపేందర్ గంగయ్య, జక్కుల శ్రీనివాస్, ఓంకార్,గాజుల శ్రీకాంత్, ఆదిచర్ల మహేందర్, గాద తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# చర్ల గోపులారం గ్రామంలో గ్రామ సభ



సంగారెడ్డి వాసు తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి నియోజకవర్గం కొండాపూర్ మండలం పరిధిలోని చర్ల గోపులారం గ్రామంలో బుధవారం పంచాయతీ కార్యదర్శి. నవీన్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు గ్రామంలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాలను చర్చించి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రకాష్, మాజీ ఉపసర్పంచ్ రాములు. మాజీ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఇకనుండి ప్రపంచంలో లేరు కాబట్టి పంచాయతీ కార్యదర్శి అందుబాటులో ఉంటాడు కాబట్టి ప్రజలందరూ తమకు ఉన్న సమస్యలను గ్రామ కార్యదర్శి విన్నవించుకోవాలని నవీన్ తెలిపారు.

# సంగారెడ్డి రూరల్ ఎస్సై గా వినయ్ కుమార్



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్గా వినయ్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నూతన ఎస్సై కి స్టేషన్ సిబ్బంది శాలువాలతో సన్మానం చేశారు ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు. విలేజ్ నుంచి వచ్చే ప్రజలకు ఎలాంటి లీడర్లను త్వరగా రాకుండా తమ వంతు కృషితో పోలీస్ స్టేషన్కు వచ్చి నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. మీకు ఎలాంటి సమస్యలు ఉన్న మన దగ్గరలోనే పోలీస్ స్టేషన్ ఉన్నది కాబట్టి. ప్రజలందరూ పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయాలని కోరారు

# సంగారెడ్డి జిల్లా ఘనంగా రామ అంబేద్కర్ జయంతి

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ టీ మాణిక్యం :సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో రామ అంబేద్కర్ జయంతి వేడుకలు బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బీరయ్య యాదవ్ అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షులు జగన్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బీరయ్య యాదవ్ మాట్లాడుతూ. రామ అంబేద్కర్. మన భారతదేశంలో లేకుంటే ఎన్నో వడదొడుకులు చాలా బాధల్లో ఉండే వాళ్ళమని ఆయన తెలిపారు. రాజ్యాంగం అనేది భారతదేశంలో ప్రపంచంలో కెల్లా. అతిపెద్ద జాతీయ కార్యక్రమం అని ఆయన తెలిపారు అంబేద్కర్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ లేకుంటే. భారతదేశంలో ప్రతి పౌరుడు బానిస బతుకుల బతికే వారని ఆయన కొనియాడారు అలాంటి అప్పుడు



అంబేద్కర్ జయంతి గాని రామారావు వర్ధంతి గాని మన దేశంలో వాళ్లను స్మరించుకుంటూ నివాళులు అర్పించాలని కోరినారు.

# రామగుండం కార్పొరేషన్ లో అవినీతిపైన విచారణ జరిపించాలి మేయర్ అనిల్ కుమార్ అభివృద్ధి నిధుల పై శ్వేత పత్రం విడుదల చేయాలి.లేదా రాజీనామా చేయాలి.



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,రామగుండం కార్పొరేషన్ లోని యాబయ్ డివిజనులలో నాలుగు సంవత్సరాల కాలంగా ఎలాంటి అభివృద్ధి చేయకుండా అవినీతికి పాల్పడుతున్న అధికారులు మేయర్ పైన విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఎలాంటి టెండర్లు లేకుండా బినామీ పేర్లతోటి కాంట్రాక్టు అప్పగించి లక్ష రూపాయలు ప్రజా ధనాన్ని దోచుకుంటున్నారు. బతుకమ్మ సమయంలో కూడా ప్రజాధనాన్ని మింగేశారు. మున్సిపాలిలో కొనుగోలు చేసిన వాహనాల అవినీతి భాగోతం అందరికీ తెలిసిందే.యబయ్ డివిజన్లో ఎక్కడ చూసినా రోడ్లు అద్వానంగా మారాయి డ్రైనేజీ సిస్టం పనిచేయడం లేదు.మౌలిక వసతులు మరిచిపోయి అవినీతి పనిలోనే మునిగి పోయారు. రామగుండం కార్పొరేషన్ మేయర్ అనిల్ కుమార్ నిధుల విడుదల పైన, అభివృద్ధి పనుల పైన శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.ఆంధ్ర పాలకుల నుండి సాధించుకున్న తెలంగాణలో ముఖ్యంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఇంకా ఆంధ్ర ఆదిపత్యంలోనే పూర్తిగా కార్పొరేషన్ అవినీతి కేంద్రంగా మారింది వీటిపైన తక్షణమే చర్యలు తీసుకొని అవినీతి అరికట్టాలి లేనియెడల సిపిఐ ఎం ఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేస్తున్నాం.రామగుండం పాలసీమకు ప్రాంతంలో సింగరేణి ఎన్టీపీసీ ఆర్ ఫ్ సి ఎల్ అనేక పరిశ్రమలు ఉన్న అభివృద్ధి మాత్రం శూన్యం. ప్రతి వాడలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడు. వీటిపైన స్థానిక ఎమ్మెల్యే మరియు కలెక్టర్ స్పందించి పరిష్కారం చేయాలని కోరుతున్నాం.అని అన్నారు జూపాక శ్రీనివాస్ సిపిఐ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఎమ్ ఎల్

# రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించినా వి. రవి




రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,2012 ఎస్సై బ్యాచ్ కి చెందిన వి. రవి పెద్దపల్లి ఇంటెలిజెన్స్ నుండి రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కి బదిలీ పై వచ్చి ఈ రోజు రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు.

# ఓ.పి.ఎస్ అమలు చేసే వారికేమాఓటు మర్రిపాడు యు.టి.ఎఫ్

మర్రిపాడు(వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :ఓట్ ఫర్ ఓ పి ఎస్ అనే నినాదంతో పాత పెన్షన్ పునరుద్ధరణ రాజకీయ అజెండా కావాలని ఆకాంక్షిస్తూ యు.టి.ఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఈ రోజు మర్రిపాడు మండలంలోని %ఖుఖీ% నేతలు ఓట్ ఫర్ ఓ.పి.ఎస్ అనే పోస్టర్లను ఆవిష్కరించారు.మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద పోస్టర్లను అంటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారం చేపట్టిన వారం రోజుల్లోనే సిపిఎస్ రద్దు చేస్తామని గత ఎన్నికల ముందు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు ఇచ్చిన హామీని విస్మరించారని అన్నారు. ప్రస్తుతం సిపిఎస్ బదులుగా తీసుకువచ్చిన జిపిఎస్ వల్ల ఎటువంటి ఉపయోగం లేదని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఓపిఎస్ సాధనే అజెండా చేయాలని అన్ని రాజకీయ పక్షాల నాయకులను మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో కలుస్తామని చెప్పారు.ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలన్నింటినీ



కలుపుకొని ఓపిఎస్ సాధనే లక్ష్యంగా పనిచేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మర్రిపాడు మండల యు టి ఎఫ్ అధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి %ఎ% సుధాకర్, సహాధ్యక్షులు జీ.వి. సుబ్బారెడ్డి కిరణ్ జిశ్రీనివాసులు హరికృష్ణ రవి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అతి ఘనంగా జరిగిన భాగ్యరధి డిగ్రీ కళాశాల ప్రెషర్స్ డే వేడుకలు

కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ :చింతల్ భాగ్యరధి డిగ్రీ కళాశాల ప్రెషర్స్ డే వేడుకలు బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ డివిజన్ పరిధిలోని గాంధీ నగర్ లోని ఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లొ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన క్యాట్ వాక్, ఫ్యాషన్ షో, తదితర కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి .సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలుకుతూ పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.అలాగే గత సెమిస్టర్ లో 10/10 జిపిఏ సాధించిన విద్యార్థి సోఫియా సమ్రీన్ ని సన్మానించారు.మరియు యాజమాన్యం ఆ విద్యార్థికి ఎటువంటి ట్యూషన్ ఫీజు లేకుండా ఉచిత విద్యను అందిస్తామని కళాశాల యాజమాన్యం ప్రకటించింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ గోవిందరెడ్డి, ఎన్ .వెంకట్ రెడ్డి, జి.రమేష్ బాబు, కె .రామకృష్ణ, నల్ల జై శంకర్ గౌడ్ ,మరియు



అధ్యాపక బృందం పాల్గొన్నారు...

# వైసిపి ముఖ్య నేతలందరూ చాలా మంది నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీలోకి

నెల్లూరు(వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :దేవరపాలెంలోని వేమిరెడ్డి సురేందర్ రెడ్డి నివాసంలో బుధవారం మీడియాతో మాట్లాడుతూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కీలకంగా ఉన్న చాలా మంది నాయకులు త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరుతారనిటిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు.శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం ఛైర్మెన్ గా ఉన్న వేమిరెడ్డి సురేందర్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరడం సంతోషదాయకం. అని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. వ్యాఖ్యానించారు. ఎన్నికల నోటిఫికేషన్ కు ముందు కొందరు, నోటిఫికేషన్ తర్వాత మరికొందరు తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకుంటారని నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి ముచ్చటగా మూడవసారి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారు భారీ మెజారిటీతో గెలవబోతున్నారని . టిడిపి నాయకులు



కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఈ సందర్భంగా తెలియజేసారు.

# మండల తహసిల్దార్ పై మండిపడుతున్న రిజిస్ట్రేషన్ దారులు

**- రిజిస్ట్రేషన్ దారులను చులకనగా చూస్తున్నారు**
**- మాకు సమయం ఉంటే రిజిస్ట్రేషన్ చేస్తాం లేకపోతే లేదు**
**- గంటల తరబడి వేచి చూస్తున్న రిజిస్ట్రేషన్ దారులు**
**- సాయంత్రం స్లాట్ బుక్ చేసుకున్న వారిని, ఉదయం రమ్మని తిరిగి పంపుతున్న వైనం**

శంషాబాద్, వాస్తవ తెలంగాణ న్యూస్: శంషాబాద్ మండల రెవెన్యూ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. మండల తాసిల్దార్ పై రిజిస్ట్రేషన్ దారులు మండిపడుతున్నారు. రిజిస్ట్రేషన్ దారులు స్లాట్ బుక్ చేసుకుని టైం కు వస్తే రెవెన్యూ అధికారుల కోసం గంటల తరబడి వేచి చూడాల్సి వస్తుందని వారు అంటున్నారు. రిజిస్ట్రేషన్ కోసం గంటల తరబడి కార్యాలయం వద్ద సమయం వృధా చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో తెలియడం లేదని అంటున్నారు. ప్రభుత్వానికి ఆదాయం తెచ్చే ధరణి పోర్టల్ మచ్చ తెచ్చే ప్రయత్నం మండల రెవెన్యూ అధికారులు చేస్తున్నారని రిజిస్ట్రేషన్ దారులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే ధరణిపై మండిపడుతున్న ప్రజలు, కనీసం రిజిస్ట్రేషన్ లు కూడా సరిగ్గా చేయకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ప్రజల కోసం అధికారులు ఉండాలి కానీ, అధికారుల కోసమే ప్రజలు ఉన్నట్లు రెవెన్యూ అధికారులు భావిస్తున్నట్లు కనిపిస్తుందని ప్రజలు అంటున్నారు. రిజిస్ట్రేషన్ దారులు కార్యాలయానికి వచ్చి అధికారులు లేకపోవడంతో ఫోన్ చేస్తే కోర్టు కేసు ఉందని, ప్రోటోకాల్, ఇతర



ప్రభుత్వ పనులు ఉన్నాయని అందుకే లేమని చెప్తున్నారు, కానీ నిజంగానే కోర్టు పనులు, ప్రభుత్వానికి సంబంధించిన పనులు కోసమే వెళ్లారా, లేక ఆ నెపంతో వాళ్ళ సొంత పనులు చూసుకుంటున్నారా అని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 10:30 నుంచి సాయంత్రం 6 గంటల వరకు రిజిస్ట్రేషన్ చేయడానికి తహసిల్దార్ కానీ, డిప్యూటీ తాసిల్దార్ కానీ, ఇంకా ఎవరైనా అందుబాటులో ఉండాలని నిబంధన ఉన్నా, నిబంధనను బేఖాతరు చేస్తున్నారని ఇక్కడికి వచ్చిన రిజిస్ట్రేషన్ దారులు వాపోతున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రేషన్ దారులు కోరుతున్నారు.

# పంట వేసిన పొలాలకు ఈ క్రాపింగ్ నమోదు తప్పనిసరి

చేజర్ల ఫిబ్రవరి 07 (వాస్తవ తెలంగాణ ప్రతినిధి) మండలంలోని పంటలను పొదలకూరు ఏడిఏ శివ నాయక్ బుధవారం తన సిబ్బందితో కలిసి పరిశీలించారు.అలాగే ఈ క్రాఫ్ బుకింగ్ చేసిన వివరాలను బట్టి ఆ సర్వే నంబర్లలో ఏమేమి పంటలు వేసి ఉన్నారో పరిశీలించడం జరిగినది.పంట వేసిన పొలాలను కచ్చితంగా ఈ క్రాఫ్ బుకింగ్ లో నమోదు చేయాలని వారు సూచించారు.అలాగే ఈ క్రాఫ్ బుకింగ్ చేయించుకున్న రైతులు తప్పనిసరిగా ఈ కేవైసీ చేసుకోవాలని రైతులకు సూచనలు చేయాలని సిబ్బందికి తెలియజేశారు.ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి వుఖ్యం శశిధర్ ఏఈఓ వెంకటేశ్వర్లు విఏఎ లు పాల్గొనడం జరిగినది.



## మర్రిపాడు మండలం నూతన తహసీల్దారుగా పి సీతారత్నం



మర్రిపాడు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి) : మర్రిపాడు మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో బుధవారం రోజున తహసిల్దార్ పదవీ బాధ్యతలు స్వీకరించిన సీతారత్నం ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ బాపట్ల కలెక్టరేట్లో సూపర్డెంట్ గా విధులు నిర్వహిస్తూ ఎలక్షన్ డ్యూటీ లో భాగంగా మర్రిపాడు మండల తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని రాజకీయ నాయకులు అధికారులుప్రజలు తమకు సహకరించాలని ఆమె

## ఉదయగిరిలో ఇద్దరికి జైలు శిక్ష



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి జి అంజయ్య ఇద్దరికి జైలు శిక్ష విధించా రన్ని ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి తెలిపారు ఆయన వివరాల మేరకు పూళాయిపల్లి చెరువు వద్ద 20 18 ఓ మహిళను నా సరి సంకనా శ్రీరాం రాజేష్ దాడి చేశారు మేకలు ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించగా కేకలు వేయడంతో పరారయ్యారు నేరం రుజువు కావడంతో వారికి ఏడాది జైలు శిక్ష వేయి రూపాయలు జరిమానా వేశారు అని అన్నారు



## తప్పుల సవరణకు చర్యలు

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఇటీవల విడుదల చేసిన నూతన ఓటర్ల జాబితాలో తప్పులు ఏమైనా ఉంటే సవరించుకునే అవకాశం ఉంటుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా ఉదయగిరి తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అన్ని రాజకీయ పార్టీల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో ఏమైనా తప్పులు ఉంటే రాజకీయ పార్టీ నాయకులు గుర్తించి ఎన్నికల నాటికి ఓటర్ల జాబితాలో సరి చేస్తారని తెలిపారు

## గోడ పత్రికలు ఆవిష్కరిస్తున్న మండల స్థాయి అధికారులు

**జాతీయనులిపురుగు నివారణ కార్యక్రమం పై అవగాహన:**

ఉదయగిరి ఫిబ్రవరి 7 వాస్తవ తెలంగాణ ప్రతినిధి: స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు జాతీయ నులిపురుగుల వ్యాధి నివారణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించిన ఎంపీడీవో డి. ఈశ్వరమ్మ ముందుగా గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం ఉదయగిరి మండలంలో ని ప్రభుత్వ పాఠశాలలో ఆటహాసంగా 9వ తేదీ నుండి ప్రారంభిస్తున్నామన్నారు. ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఆల్బెండజోల్ మాత్రలు మధ్యాహ్న భోజన అనంతరం మింగించాల్సి ఉంటుందన్నారు. అంగనవాడి సెంటర్లు, పాఠశాలలు, డిగ్రీ కళాశాలలో గల విద్యార్థులకు తప్పనిసరిగా ఈ మాత్రలు మింగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆల్బెండజోల్ 400 ఎంజి మాత్రలను పాఠశాలలకు, కళాశాలలకు, అంగన్వాడి సెంటర్లకు ఈరోజుసాయంత్రం లోపు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.



ఈ సమాచారాన్ని ఎంపీడీవో లాగిన్ లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. మండల పరిధిలో దాదాపు9896 మంది విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు ఆమె తెలియజేశారు. అన్ని శాఖల అధికారులు సిబ్బంది కలిసికట్టుగా ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ పచ్చవ లావణ్య, ఆరోగ్య విద్యాధికారి కలసపాటి వెంకటసుబ్బయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ షాను, ఆశా కార్యకర్తలు, అంగనవాడి సిబ్బంది, ఏఎన్ఎంలు, ఎం ఎల్ హెచ్ పి లు పాల్గొన్నారు.

## పన్నులు వసూలు వేగ వంతం చేయండి

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మేజర్ పంచాయతీ పరిధిలో ఇంటి పనులు వేగవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శి షేక్ కరిముల్లా తెలిపారు బుధవారం ఉదయగిరి ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శులు బాధ్యతలు చేపట్టారు ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు చేపడుతున్నామన్నారు ఏమైనా సమస్యలు ఉంటే పట్నవాసులు తమ దృష్టికి తీసుకురావాలని పంచాయతీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి





## గ్రామంలో ఏం జరిగినా ఫోన్ చేయండి ఈ ఆర్ ఓ

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో ఏం జరిగినా తమ దృష్టికి తీసుకురావాలని ఉదయగిరి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ కోరారు తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో బూత్ లెవెల్ అధికారులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలని సూచించారు

## అంధకారంలో దుంప వారి పల్లి

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండల పరిధిలోని తిరుమలాపురం పంచాయతీ దుంప వారి పల్లి ఎస్సీ ఎస్టీ కాలనీలో అంధకారం నెలకొంది గత 15 రోజులుగా మెయిన్ లైన్ తెగి పడటంతో అక్కడ రైతులు భయాందోళనకు గురై ట్రాన్స్ఫార్మర్స్ ఆపివేశారు సంబంధిత శాఖ అధికారులకు ఎన్నోసార్లు మొరపెట్టుకున్న స్పందనలేదని కాలనీవాసులు వాపోయారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కరెంట్ లైన్ ను మరమ్మతులు చేపట్టి విద్యుత్ పునరుద్ధరణ చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు



## నేలటూరులో ఉపాధి హామీ పనులు

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండల పరిధిలోని నేలటూరు గ్రామంలో జరుగుతున్న జాతీయ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు బుధవారం ఏపీవో డి శ్రీనివాసరావు పరిశీలించారు ఆయన కూలీల హాజరును మస్టర్ ద్వారా పరిశీలించారు ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ క్షేత్ర సహాయకులు కల్పించిన కొలతలు ప్రకారం పనులు చేయాలన్నారు పని ప్రదేశాలలో కూలీలకు తగిన వసతులు క్షేత్ర సహాయకులు కల్పించాలన్నారు గిట్టుబాటు కూలి వచ్చేలా పని చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో గ్రామీణ ఉపాధి కూలీలు ఉండాలన్నారు



## రాజు కుటుంబానికి హైదరాబాద్ హెల్పింగ్ హాండ్స్ సహకారం

### –సోషల్ మీడియా కథనాలకు స్పందన

పాలకుర్తి ఫిబ్రవరి 8(వాస్తవ తెలంగాణ): తీవ్ర అనారోగ్యంతో అత్యవసర చికిత్సకోసం ఎవరైనా అపన్నహస్తాలు అందించి ఆదుకుంటారని ఎదురు చూస్తున్న పాలకుర్తి మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన నిరుపేద, నిర్భాగ్యుడు రంగు రాజుకు బుధవారం హైదరాబాద్ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంధ సంస్థ రూ.10 వేలు విరాళం ఇచ్చి తన దాతృత్వాన్ని చాటుకుంది. ఇటీవల రాజు అనారోగ్యంపై ఈ గ్రామానికి చెందిన జర్నలిస్ట్ కోతి సుధాకర్ అతని ఇన్ఫెక్షన్ ఫొటోస్ తీసి వివిధ సోషల్ మీడియా గ్రూపులలో, పత్రికలలో కథనాలు ప్రచారంలో పెట్టాడు. ఇది చూసి చలించి, స్పందించిన హెల్పింగ్ హాండ్స్ ఆర్థిక సహాయాన్ని పంపించింది.బుధవారం ఆ సంస్థ పక్షాన కొంతమంది ఆ గ్రామస్తులు ఆ నగదును రాజు కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు కోతి



సుధాకర్,జిలుకర రాజు, జిలుకర శ్రీనివాస్, గ్రామస్తులు గర్వ%శీ%దుల వెంకన్న, దిండిగాల కొమురయ్య, రాపాక భాస్కర్, మహ్మద్ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ గుడి నిర్మాణాన్ని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

పాలకుర్తి,ఫిబ్రవరి 7(వాస్తవ తెలంగాణ): ఫిబ్రవరి 15న సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా బుధవారం రోజు పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో ప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణం కొరకు కేటాయించబడినటువంటి దేవాలయ స్థలంలో పాలకుర్తి నియోజకవర్గ ప్రజల పక్షాన పర్యవేక్షించడం జరిగింది. గుడి నిర్మాణం కొరకు తదుపరి కార్యచరణ తో పాటు త్వరలోనే సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఘనంగా నిర్వహించడం జరుగుతుంది అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుహామ్య నాయక్, కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, కొడకండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్ నాయక్, పాలకుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ నాయక్, పాలకుర్తి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడ్యా భాస్కర్ నాయక్ దేవరుప్పుల ఎస్టీ సెల్ అధ్యక్షులు సజ్జన్ నాయక్ రాయపర్తి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు శీను నాయక్ సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుగ్గిళ్ల ఆదినారాయణ మాజీ సర్పంచ్ కిషన్ నాయక్



మాజీ ఉపసర్పంచ్ మహేందర్ నాయక్ బాలాజీ నాయక్ దశ్రు నాయక్ బానోత్ రవీందర్ నాయక్ భూక్యా శీను నాయక్ సమ్మయ్య నాయక్ రాములు నాయక్ మరియు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వి ఎస్ యూ విద్యార్థులకు అభినందనలు వైస్ ఛాన్సలర్

నెల్లూరు, వాస్తవ తెలంగాణ :విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ విద్యార్థులు విశాఖశాఖ పట్టణంలోజరిగే "ఆడుదాం ఆంధ్ర" రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జి యం సుందరవల్లి వారికి ట్రాక్ సూట్లను అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం గా ఉపకులపతి గారు మాట్లాడుతూ,మన విక్రమ సింహపురి విశ్వ విద్యాలయ విద్యార్థులు ' ఆడుదాం ఆంధ్ర ' ఆటల పోటీల్లో పాల్గొని, గ్రామ స్థాయి,మండల స్థాయి,జిల్లా స్థాయి లో తమ ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయి పోటీకి ఏంపికైనందుకు ముందుగా వారికి హృదయ పూర్వక అభినందనలు తెలుపుతూ తమ సంతోషాన్ని వ్యక్తంచేశారు.ఇలా మన విద్యార్థులు రాష్ట్ర స్థాయి కి వెళ్ళడం ,మన విశ్వవిద్యాలయ కీర్తిని ఇనుమడింప చేస్తుంది అనడం లో ఏమాత్రం సందేహం లేదు, అంటూ విద్యార్థుల భవిష్యత్తు ఆరోగ్యం,ఆనందం నిండి సాగాలి అంటే మానసిక శ్రమ తో పాటు, దైహిక శ్రమ అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు. మన ప్రభుత్వం వారు గ్రామీణప్రాంతానికి చెందిన యువకుల్లో దాగిన క్రీడా ప్రతిభని వెలికి తీసి, రాష్ట్రానికి, తద్వారా దేశానికి ప్రతిభ ఉన్న క్రీడాకారులను అందించేందుకు ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయం అని ప్రశంసించారు.

అటువంటి సదవకాశాన్ని అందిపుచ్చుకుని ,మన విద్యార్థులు తమ ప్రతిభని నిరూపించుకుని,విశాఖ లో జరిగే పోటీలకు బయలుదేరి వెళ్తున్న సందర్భం గా,వారికి విక్రమ సింహపురి విశ్వ విద్యాలయం లోని ప్రతి ఒక్కరి తరఫునా హృదయ పూర్వక శుభాకాంక్షలు అందిస్తూ విజయం సాధించి మన విశ్వ విద్యాలయం చదువులతో పాటు,అన్ని రంగాలలో విద్యార్థులకు ప్రోత్సాహం ఇచ్చి, వారి ఆశయాలకు అండగా ఎల్లవేళలా ఉంటుందనే మంచి సందేశాన్ని వ్యాప్తి చేయాలని కోరారు, పోటిలలో పాల్గొనేందుకు వెళ్తున్న విద్యార్థులు వి.ప్రవీణ్,



కె.విష్ణు గణేష్, పి.సుబ్రహ్మణ్యం, యన్. నరసింహులు, డి.లతీష్ కుమార్, ఎం.రవికుమార్, లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలకు మన విశ్వవిద్యాలయ విద్యార్థులు ఎంపిక అవడం మనకే కాక వారి తల్లిదండ్రులకు కూడా ఎంతో గర్వకారణం అని అన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని ఇంకా ఎంతో మంది విద్యార్థులు చదువుల్లోనే కాక క్రీడల్లో కూడా తమ ప్రతిభను చాటి విశ్వవిద్యాలయకి మంచి పేరు తెచ్చి, వారి భవిష్యత్తుకు చక్కటి బాట వేసుకోవాలి పిలుపునిచ్చారు విద్యార్థులకు తమ అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.విజయ నంద్ కుమార్ బాబు, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డాక్టర్ కే.సునీత, వై.రవీంద్రమ్మ , డాక్టర్ ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 15 తేదీన జరిగే శ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి రోజున ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని ఎల్ హెచ్ పి ఎస్ డిమాండ్

కొడకండ్ల (వాస్తవ తెలంగాణ): జనగామ జిల్లా కొడకండ్ల ఈనెల 15న జరిగే శ్రీశ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి రోజున రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని లంబాడి హక్కుల పోరాట సమితి. రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూక్య శ్రీను నాయక్. లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుగులోత్ వీరేష్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా ప్రకటించి సెలవు దినంగా ప్రకటించలేదని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడీలను గుర్తుంచుకొని ఒక్కరోజు సెలవు దినంగా ప్రకటించాలని వారు కోరారు. తెలంగాణలోని ఎస్సీ. ఎస్టి. కమిషన్ ను విభజించి. గిరిజన కమిషన్ ను వెంటనే ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని. వారు డిమాండ్ చేశారు వారు మాట్లాడుతూ రాజ్యాంగం అయిదొ షెడ్యూల్ నిబంధనల ప్రకారం దేశంలోని షెడ్యూల్ తెగల సంక్షేమం అభివృద్ధి కోసం గవర్నర్ ద్వారా ఏర్పాటు చేసిన గిరిజన సలహా మండలి ద్వారా నిధులు దుర్వినియోగాన్ని అరికట్టాలని కోరారు. గిరిజన తండాలు ఇతర ప్రాంతాల్లో మూసివేసిన ఆరువేల పాఠశాలలను



తెరిపించాలని వారు కోరారు. గిరిజనుల అభివృద్ధి కోసం మైదాన ప్రాంత లంబాడీలకు ప్రత్యేక ఐటీడీఏను ఏర్పాటు చేయాలని. వారు కోరారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బానోత్ జాంబ నాయక్ .లంబాడకుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి జాటోత్ రాహుల్ నాయక్. భూక్య వెంకట్ నాయక్. గుగులోతు నరసింహ నాయక్. బానోతు యాకూబ్. భూక్య సోమన్న. మూడవత్ శ్రీను నాయక్. రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానికుడు సునీల్ కుమార్ నాయకత్వం లోనే గూడూరు అభివృద్ధి సాధ్యం పేటేటి బ్రదర్స్ శ్రీనివాసులు, ప్రకాష్ నాయుడు.

**సారంగం సుదీర్ పామూరి దుర్గారావు ఆధ్వర్యంలో టీడీపీ లో చేరిన వందలాది మంది స్థానికుడిగా ఆదరించండి మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్**

గూడూరు, వాస్తవ తెలంగాణ :గూడూరు: అధికారం లో ఉన్నా లేకున్నా స్థానికంగా అందుబాటులో ఉంటూ గూడూరు ప్రజలకు సేవలు అందిస్తున్న పాశిం సునీల్ కుమార్ నాయకత్వం లోనే గూడూరు అభివృద్ధి సాధ్యం అని పేటేటి బ్రదర్స్ అన్నారు. బుధవారం పట్టణం లోని ప్రముఖ రాజకీయ కుటుంబం కు చెందిన పేటేటి సోదరుల ఆధ్వర్యంలో ప్రవాసాంధ్రుడు పేటేటి సుజనేష్ నేతృత్వంలో వందలాది మంది గా పలు కుటుంబాలు మాజీ ఎమ్మెల్యే, తెలుగు దేశం పార్టీ అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో టీడీపీ లో చేరాయి.వారందరికీ సునీల్ కుమార్ తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ పట్టణం లో రాజకీయ అనుభవం వున్న పేటేటి కుటుంబం తో తనకు రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి ఆత్మీయ అనుబంధం ఉందన్నారు.తన రాజకీయ ఎదుగుదలకు ఎంత గానో సహకారం అందించారన్నారు. కొంత కాలం వ్యాపార రీత్యా రాజకీయాలకు దూరంగా ఉన్న వారు మళ్ళీ తన నాయకత్వాన్ని బలపరుస్తూ క్రియాశీలక రాజకీయాల్లోకి రావడం శుభ పరిణామం అన్నారు. ఇతర దేశాల్లో ఉన్న పేటేటి సుజనేష్ ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా చంద్రబాబు,గూడూరు ఎమ్మెల్యే గా సునీల్ ఉండాలన్న సంకల్పం తో వారి కుటుంబాన్ని, అభిమానులను పార్టీ సేవలకు ప్రోత్సాహించడం



సంతోషదాయకం అన్నారు. రాష్ట్రం లో జగన్, గూడూరు లో స్థానికేతరుల పాలనలో ప్రజలు విసిగి వేసారి పోయున్నారని సునీల్ అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు లేకుండా పోయి నిరుద్యోగులు వీధిన పడ్డారన్నారు.జే -టాక్స్,నాణ్యత లేని మద్యం బ్రాండ్ లతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్నారు. అభివృద్ధి శూన్యం అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే మహిళలు, యువత, అన్ని వర్గాల వారిగి భరోసా కల్పించే విధంగా సంక్షేమ పథకాలు అమలు జరుగుతాయాన్నారు. స్థానికుడిగా తనను ఆదరించి గెలిపిస్తే నిత్యం అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని సునీల్ అన్నారు. ఈ కార్యక్రమంలో పేటేటి బ్రదర్స్ శ్రీనివాసులు ప్రకాష్ నాయుడు పాల్గొన్నారు

# సీఎం జగన్ ముస్లింల పక్షపాతి

**ఏడు అసెంబ్లీ స్థానాలు మైనారిటీలకు**
**మళ్లీ జగనన్నను సీఎం చేస్తాం**
**మైనారిటీలు 90 శాతం వైసీపీ వైపే**
**వైసీపీ మైనారిటీ సెల్ నాయకుల వెల్లడి.**

గూడూరు, వాస్తవ తెలంగాణ :గూడూరు : ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముస్లింల పక్షపాతి అని మరోసారి రుజువైందని వైసీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎండి. మగ్దూమ్ మొహిద్దీన్ మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి రాష్ట్రంలోని ఏడు నియోజకవర్గాలలో ముస్లింలకు వైసీపీ అభ్యర్థులుగా అవకాశం కల్పించడం శుభ పరిణామమన్నారు. రాష్ట్రంలోని మైనారిటీలు 90 శాతం వైసీపీ వెంటే ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రి చేసుకుంటామన్నారు. అలాగే గూడూరు నియోజకవర్గంలోనూ అత్యధిక మెజారిటీతో మేరిగ మురళీధర్ ను గెలిపించుకుంటామన్నారు. వైసీపీ నాయకులు షేక్. కాలేషా, జీ. జలీల్ లు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు




కళ్లులా భావించి అన్ని వర్గాల ప్రజలకు సంక్షే ఫలాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి అన్నారు. నెల్లూరు సిటీ అభ్యర్థిగా మహమ్మద్ ఖలీల్ అహ్మద్ కు కేటాయించడం హర్షణీయమన్నారు. రాష్ట్రంలో మైనారిటీలకు కేటాయించిన ఏడు స్థానాలలోనూ భారీ మెజారిటీతో వైసీపీ గెలవనుందని తెలిపారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు మగ్ధూమ్,అల్తాఫ్, కాలేషా, జలీల్,

# కమ్యూనిటీ హాల్ పనులు ప్రారంభించిన మేయర్

మేడిపల్లి (వాస్తవ తెలంగాణ): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24 వ డివిజన్ మారుతీనగర్ కాలనీ నందు సుమారు రూ.10 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న కమ్యూనిటి హాల్ పనులను మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ ఏంపల్ల అనంత రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మారుతి నగర్ కాలనీ ప్రెసిడెంట్ సిద్దుల శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ బొక్క చంద్రశేఖర్, ఏనుగు మనోరంజన్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మరియు కాలనీవాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీ ప్రతి నాయకుడికి కార్యకర్తకి కృతజ్ఞతలు.

**నియోజకవర్గ మాజీ కన్వీనర్ జగ్గవరపు. ముత్తారెడ్డి.**

చింతలపూడి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ఏలూరు జిల్లా చింతలపూడి లో ఈనెల 5వ తారీఖున చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రా కదిలి రా బహిరంగ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు అని చింతలపూడి నియోజకవర్గం మాజీ కన్వీనర్ జగ్గవరపు.ముత్తారెడ్డి అన్నారు.టీడీపీ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా. చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభ కార్యక్రమం విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్క నాయకుడికి కార్యకర్తకి అభినందనలు తెలిపేరు.ఈ సందర్భంగా ముత్తారెడ్డి మాట్లాడుతూ మీడియా పాత్ర విలువైనది, వారి సపోర్ట్ మాకు ఎప్పటికి కావాలి.మొన్న జరిగిన సంఘటన మళ్లి జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామనీ. ఏలూరు జిల్లా మీడియా వారికీ కూడా మన్ని%శీ%చమని కోరుకుంటున్నామనీ,మీడియా వారి మీద ఈగ



వాలా కుండా చూసుకుంటాం అని ముత్తారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కోళ్ల. నాగేశ్వరరావు, టిడిపి నాయకులు సొంగ. రోషన్, బొమ్మాజీ అనిల్ ,ఆకుమర్తి. రామారావు, గోపాల్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే ఘంట.మురళి , టిడిపి నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే చింతమనేని దౌర్జన్యం పై నిరసన

చింతలపూడి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ఫిబ్రవరి 5 వ తేదీ సోమవారం నాడు చింతలపూడి లో జరిగిన తెలుగుదేశం పార్టీ రా... కదలిరా.... బహిరంగ సభ కార్యక్రమం కవరేజీ కోసం తెలుగుదేశం పార్టీ మీడియా కన్వీనర్ వాహనం లో సభ కు హాజరైన ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె ఏస్ శంకరరావు, సీనియర్ రిపోర్టర్ కెవి రమణరావు పై దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతవనేని.ప్రభాకర్ అకారణంగా ఆగ్రహించి వారి సెల్ ఫోన్లు లాక్కొని తనతో తీసుకుని వెళ్ళడం జరిగింది. దీనిపై ఏలూరు జిల్లా ఎస్పీ కి, జంగారెడ్డిగూడెం డిఎస్పీ కి విలేకరులు ఫిర్యాదు చేయడమైనది అని ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు తెలిపారు.రెండు గంటలు వారు బ్రతిమిలాడినా వారి సెల్ ఫోన్లు వారికి ఇవ్వలేదు.సభ ముగిసిన తరువాత జిల్లా అధ్యక్షుడు గన్ని. వీరాంజనేయులు కి, జోన్ 2 ఇంచార్జి మందలపు.రవి కి ,మాజీ ఎంపీ మాగంటి.బాబు కి ఇంకా పెద్దలు అందరినీ సీనియర్ విలేకరుల కలిసి మొరపెట్టుకున్నారు,అయినా ఈ రోజు వరకు సెల్ లు ఇవ్వలేదు.. సమాధా నం చెప్పలేదు.



విలేకరుల పై ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడ కూడదని ఇది మీ పార్టీకి ఈ తరుణం లో ఇలా ప్రవర్తించటం మంచిది కాదని హెచ్చరిస్తున్నాము అని అన్నారు. ఈ దుర్ఘటనను ఏపిడబ్ల్యూజేఎఫ్ చింతలపూడి అసెంబ్లీ నియోజకవర్గ కమిటీ ఖండిస్తోంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఏపీడబ్ల్యూజేఎఫ్ చింతలపూడి సభ్యులు కాండ్రేగుల నాగ చెన్నారావు,గంధం. నాగేశ్వరావు, డోలా.దాసు, రజినీకాంత్, ముక్తేశ్వరరావు, కృపావరం, అశోక్, బాలు, తదితరులు

# అర్ధరాత్రి వచ్చిన ఆసుపత్రిలో వైద్యం అందాలి

కూసుమంచి వాస్తవ తెలంగాణ ఫిబ్రవరి 7:: అర్ధరాత్రి వచ్చినా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందాలి ప్రజల్లో నమ్మకం వచ్చేలా వైద్యాధికారులు కృషి చేయాలి తీర్థాల, గుదిమళ్ళ పల్లె దవాఖాన భవనాల ప్రారంభోత్సవంలో మంత్రి పొంగులేటి ఆరెకోడు తండా లో గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం ఖమ్మం రూరల్ : అర్ధరాత్రి వచ్చినా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందుతుందనే నమ్మకం ప్రజల్లో రావాలని ఆ దిశగా ప్రభుత్వ వైద్యాధికారులు కృషి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలో బుధవారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. రూ. 20 లక్షల వ్యయంతో తీర్థాల గ్రామంలో నిర్మించిన పల్లె దవాఖాన, రూ. 20 లక్షల వ్యయంతో ఆరెకోడు తండా గ్రామంలో నిర్మించిన గ్రామ పంచాయతీ నూతన భవనం, రూ. 20 లక్షల వ్యయంతో గుదిమళ్ళ గ్రామ పంచాయతీలో నిర్మించిన పల్లె దవాఖాన నూతన భవనాలకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వైద్యాధికారులు, సిబ్బంది స్థానికంగా ఉండాలని, కావాల్సిన వసతులు కల్పిస్తామని ఆయన తెలిపారు. ప్రజలను కాపాడుకునే బాధ్యత ఉందని ఆయన అన్నారు. అభయహస్తం కింద 6 గ్యారంటీలు వంద రోజుల్లో ప్రజలకు అందిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన అన్నారు. ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఏర్పడ్డ రెండు రోజుల్లోనే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ క్రింద వైద్య ఖర్చు రూ. 10 లక్షలకు పరిమితి పెంపు అమలు చేశామన్నారు. త్వరలో మరో 2 కార్యక్రమాలు అమలు చేయనున్నట్లు, హామీ మేరకు మిగతా కార్యక్రమాల అమలుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నట్లు మంత్రి తెలిపారు. ఎన్ని అవాంతరాలు వచ్చినా ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా 6 గ్యారంటీలను లబ్ధిదారుల గుమ్మానికి పంపించే బాధ్యత చేపడతామన్నారు. ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు, మహిళలకు రూ. 2,500 పెన్షన్, రూ. 500 లకు గ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చామని... ఇచ్చిన తెలంగాణను కాపాడుకుంటామని మంత్రి



అన్నారు.అనంతరం మంత్రి పెద్ద వెంకటగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను సందర్శించారు. పాఠశాల విద్యార్థినులు స్వాగత నృత్య గేయంతో మంత్రికి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మంత్రి, పాఠశాల కాంపౌండ్ ను త్వరలో నిర్మిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంటే, పిల్లల తల్లిదండ్రులకు పూర్తి విశ్వాసం కలిగేలా ఉపాధ్యాయులు బోధన చేయాలన్నారు. మన పిల్లలకు ఎలా చదివించాలని తపన పడతామో... అలాగే పాఠశాల విద్యార్థులను చదివించాలన్నారు. త్రాగునీటి సరఫరాకు నియోజకవర్గం మొత్తంగా ఒకే కార్యాచరణ చేసి, సురక్షితమైన త్రాగునీరు అందించుటకు ఏర్పాట్లు చేస్తామన్నారు. ఆకస్మిక తనిఖీలు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, ఇన్ చార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రాములు నాయక్, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఖమ్మం రూరల్ ఏసీపీ బస్వారెడ్డి, పీఆర్ ఇఇ పాండురంగ విఠల్, మిషన్ భగీరథ ఈఈలు పుష్పలత, వాణిశ్రీ, ఖమ్మం రూరల్ ఎంపిపి బెల్లం ఉమ, తహసీల్దార్ రామకృష్ణ, మండల విద్యాధికారి శ్యా%శీ%సన్, ఎంపిడివో రవీందర్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి మీటర్ రీడింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :మీటర్ రీడింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ. విద్యుత్ శాఖ ఎస్సీ మాధవరెడ్డికి బుధవారం వినతిపత్రం సమర్పించారు. జిల్లా అధ్యక్షుడు బ్రహ్మం మాట్లాడుతూ. గృహ జ్యోతి పథకం అదనంగా తమకు కేటాయించడంతో పని ఒత్తిడి పెరిగిందని చెపారు. 30 రోజుల పని దినాలు కల్పించి కనీస వేతనం అమలు చేయాలని కోరారు. 30 రోజులు పని చేసిన మాకు సరిపోయిన వేతనం ఇవ్వడం లేదని జిల్లా అధ్యక్షుడు బ్రహ్మం తెలిపారు సరైన జీతం అమలు చేస్తే పనిచేయడానికి మేము వెనకాడమని జిల్లా అధ్యక్షుడు బ్రహ్మం కోరారు.

# సేవా కార్యక్రమాల్లో ముందంజ : చిలువేరు శ్రీనివాసులు



శ్రీశైలం: ఫిబ్రవరి, 7 వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:తన తల్లిదండ్రుల పేరిట పేదలకు, శ్రీశైలంలో పనిచేసే సిబ్బందికి ప్రతి సంవత్సరం దుస్తులను పంపిణీ చేస్తున్నామని డాక్టర్ చిలువేరు శ్రీనివాసులు తెలిపారు. తన తల్లిదండ్రులు చిలువేరు మల్లప్ప, మల్లమ్మల పేరిట శ్రీశైలంలోని అఖిల భారత భక్త మార్కండేయ పద్మశాలీయుల అన్నదాన సత్రంలో డాక్టర్ చిలువేరు శ్రీనివాసులు బుధవారం సత్రం సిబ్బందికి, కార్మికులకు వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చిలువేరు శ్రీనివాసులు మాట్లాడుతూ తన తల్లిదండ్రుల పేరిట పేదలకు వస్త్రాల పంపిణీ, రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయడంతో పాటు ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. తమ తల్లిదండ్రుల పేరిట ఘటం 13 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సత్రం మేనేజర్ ఏల్పుల కృష్ణ, సిబ్బంది గోవిందరాజు, హన్మంతరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాపట్లలో ఘనంగా వైఎస్ షర్మిల రోడ్ షో

బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ :గంటా అంజిబాబు మాట్లాడుతూ ముందుగా షర్మిలకు ధన్యవాదాలు తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మభ్యపెట్టి పరిపాలన చేస్తున్నారు
షర్మిల ఆధ్వర్యంలో మేము అందరం నడుస్తామని అన్నారు.షర్మిల మాట్లాడుతూ.బాపట్ల జిల్లా ప్రజలకు ముందుగా నమస్కారాలు తెలియజేస్తున్నాను.బాపట్ల నియోజకవర్గనికి 1400 కోట్లు తో అభివృద్ధి జరిగింది అని అన్నారు. కానీ ఇప్పుడు ఈ ప్రభుత్వాలు ఏమి పనులు చేయడం లేదని, కనీసం తాగడానికి నీళ్లు లేవని అన్నారు. ఇక్కడ నాయకులు ల్యాండ్ మాఫియా, ఇసుక మాఫియా చేసుకుంటున్నారని అన్నారు. ఇక్కడ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని పెట్టడానికి వాళ్ళ నాయకులు కొట్టుకుంటున్నారని అన్నారు. ఇదేనా మరి రాజశేఖర్ రెడ్డి ఆశయాలు కొనసాగించడం అంటే.రాజశేఖర్ రెడ్డి పాలనలో రైతులకు ఇన్పుట్ సబ్సిడీ వచ్చేదని, విత్తనాలు సక్రమంగా అందేవని ,నీరు సకాలంలో అందెదని అన్నారు. ఈ రోజు మన రాష్ట్రంలో ఉద్యోగాలు లేక యువత ఖాళీగా ఉన్నారని అన్నారు. భూమి ఆకాశానికి ఉన్నంత తేడా జగన్ ప్రభుత్వానికి రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వానికి అన్నారు. సంపూర్ణ మద్యపాన నిషేధం అని చెప్పి ప్రభుత్వమే మద్యం అమ్ముతున్నారని అన్నారు. బూమ్ బూమ్ ,స్పెషల్ స్టేటస్ అని వాళ్లకు నచ్చిన బ్రండ్ లు అమ్ముతున్నారని అన్నారు. కానీ రాష్ట్రానికి ప్రత్యేక హొదా రాలేదని అన్నారు. పోలవరం పూర్తి చేయలేదని అన్నారు. కానీ ప్రత్యేక హొదా వచ్చి ఉంటే ఈ రోజు రాష్ట్ర పరిస్థితి వేరేగా ఉందని అన్నారు. తిరుపతి సభలో బిజెపి ప్రత్యేక




హొదా ఐ దు సంవత్సరాలు ఇస్తామంటే చంద్రబాబు కాదు పది సంవత్సరాలు కావాలని అన్నారు. కానీ ఇప్పుడు ఏది జరగలేదని అన్నారు. ఈ రాష్ట్ర పరిపాలన అస్తవ్యస్తంగా ఉందని,అప్పుల కుప్పగా ఉందని అన్నారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి డబ్బు లేదని ,రోడ్లు వేయడానికి డబ్బు లేదని అంటున్నారని,తెచ్చిన ఎనిమిది లక్షల కోట్లు అప్పు చేసి తెచ్చిన డబ్బు ఏమైనదని అన్నారు. ఇప్పుడు సిద్ధం అంటూ రాష్ట్ర మంతా తిరుగుతున్నారు.రాష్ట్రాన్ని ఏమి చేద్దామని ప్రశ్నించారు.25 ఎంపీ లు ఇస్తే కేంద్రాన్ని మెడలు వంచి ప్రత్యేక హొదా తెస్తానని చెప్పి ఈ వైసీపీ ఎంపీ లు ఒక్కసారి కూడా పార్లమెంట్ లో అడగలేదని అన్నారు. బీజేపీ అంటే బాబు,జగన్,పవన్ అని విమర్శించారు. ఎందుకంటే వీరు బిజెపికి వూడిగం ఛేస్తూన్నారని అన్నారు. అందుకే ప్రత్యేక హొదా కావాలన్న,పోలవరం రావాలన్న,యువత కు ఉదోగాలు రావాలన్న కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని అన్నారు.

# ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి: ఏసీపీ సత్యనారాయణ

మలక్ పేట, ఫిబ్రవరి ,7 : వాస్తవ తెలంగాణ ప్రతినిధి న్యూస్:విధి నిర్వహణలో ఉన్న ట్రాఫిక్ పోలీసులు తమ ఆరోగ్యం పట్ల జాగ్రతలు వహించాలని మలక్పేట్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, ఇన్స్పెక్టర్ చంద్రశేఖరరావు సూచించారు. యశోద ఆస్పత్రి ఆధ్వర్యంలో మలక్ పేట ట్రాఫిక్ పోలీసు సిబ్బందికి ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాఫిక్ పోలీసులు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. అంతకుముందు ట్రాఫిక్ పోలీసు సిబ్బందికి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



# పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ ని వెంటనే విడుదల చేయాలి

**-భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ ఎఫ్ఐ)**

ఆర్మూర్ ఫిబ్రవరి 7 వాస్తవ తెలంగాణ న్యూస్ :భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి సిద్దాల నాగరాజు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం సమస్యలతో సతమతమవుతున్నదని, ప్రధానంగా సంక్షేమ వసతిగృహాలు, గురుకుల, కెజిబివి, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం మెస్ ఛార్జీలు పెంచామని ప్రకటించిన అవి అమలు కావడం లేదు, గత సంవత్సరకాలం నుంచి హస్టల్స్ మెస్ బిల్లులు కూడా పెండింగ్ ఉన్నాయి. గత నాలుగేళ్ల నుండి సుమారు 7,792కోట్లు రూపాయల స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయలేదు. హస్టల్స్ విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు ఉసేలేదు. అందుకే విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతున్నాము. పేద విద్యార్థులు తెలంగాణ రాష్ట్రంలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయాలని కోరుతున్నాము. డిమాండ్స్ :1. పెండింగ్ లో ఉన్న 7,792 కోట్ల స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయాలి. 2. ప్రభుత్వం ప్రకటించి పెంచిన మెస్ ఛార్జీలు తక్షణమే అమలు చేయాలి. 3. పెరిగిన ధరలకనుగుణంగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచి ఇవ్వాలి. 4. రాష్ట్రంలో అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలు, కెజిబివి. సంక్షేమ




వసతిగృహాలకు స్వంత భవనాలు నిర్మించాలి. 5.గత సంవత్సర కాలంగా పెండింగ్ ఉన్న హస్టల్స్ మెస్ బిల్లులు, కాస్మోటిక్ బిల్లులు విడుదల చేయాలి, దుప్పట్లు, యూనిఫామ్స్, ట్రంక్ పెట్టెలు, ప్లేట్లు, గ్లాసులు అందించాలి. 6. రీపేర్లలో ఉన్న బాత్రూమ్, మరుగుదొడ్లు, కరెంటు మరమ్మతులు తక్షణమే పూర్తి చేయాలి 7. మహాలక్ష్మీ పథకంలో భాగంగా విద్యార్థులందరికి ఉచిత బస్ సౌకర్యం కల్పించాలి. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు జవహార్ సింగ్ ఉపాధ్యక్షులు అభిషేక్ నాయకురాలు సంధ్య, అక్షిత, తదితరులు పాల్గొన్నారు

# సమాధుల వద్ద నివాళులర్పించిన డిప్యూటీ సీఎం దంపతులు

ఖమ్మం వాస్తవ తెలంగాణ :ఈరోజు ఖమ్మం జిల్లా, వైరా నియోజకవర్గం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి తండ్రి ఆయుర్వేద వైద్యులు శ్రీ మల్లు అఖిలాండము గారి మరియు సోదరులు మాజీ పీసీసీ అధ్యక్షులు, మాజీ ఎంపీ, మాజీ ఏఐసిసి జనరల్ సెక్రెటరీ శ్రీ మల్లు అనంత రాములు గారి వర్ధంతుల సందర్భంగా వారి సమాధులు వద్ద ఘనంగా నివాళులు అర్పించిన ఉపముఖ్యమంత్రి దంపతులు,శ్రీ భట్టి విక్రమార్క గారు,నందిని గారు,వైరా నియోజకవర్గ శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ గారు, వీరితో కలిసి కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన.డాక్టర్ లోకేష్ యాదవ్ టి పి సి సి రాష్ట్ర అధికార ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ %ఙ% స్ట్రాటజీ కమిటీ మెంబర్



# మానవత్వం చాటుకున్న మేకల రాము యాదవ్

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజ్గిరి :గౌతమ్ నగర్ 141 డివిజన్ పరిధిలోని ఐ ఎన్ నగర్ కు చెందిన శ్యామ్ కుమార్ కూతురు 13సమస్తారాలు పేరు సంజన అనారోగ్యంతో మరణించడం జరిగింది. టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మేకల రాము యాదవ్ మానవత్వంతో

అంత్యక్రియలు కు 10వేలు ఆర్థిక సహాయం అందజేసి అండగా



నిలిచారు. ఆర్థిక సహాయం అందించిన రాము యాదవ్ కు

# గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఉద్యమకారుల వినతి పత్రం అందజేత



ఫిబ్రవరి 7 ఖమ్మం వాస్తవ తెలంగాణ:శ్రీయుత గౌరవనీయులైన రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణశాఖ మంత్రివర్యులు శ్రీనివాస రెడ్డి గారికి నమస్కరించి చేయు విన్నపం తెలంగాణ ఉద్యమం ప్రపంచ చరిత్రలో ఒక శిలా శాసనం. ఈ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి బిడ్డా ఈ నేల తల్లి చనుబాల రుణం తీర్చుకునేందుకు నెత్తులు పగిలినా, నెత్తురు ఓడినా, తను ఓడకూడదు అనుకున్నారు. తమ ప్రాణాలను పూచిక పుల్లతో సమానంగా భావించి తన జీవితాన్ని, కుటుంబాల్ని, భవిష్యత్తు ఫణంగా పెట్టి తెలంగాణ ఉద్యమానికి ఊపిర్లు ఊదిన త్యాగధనులు ఉన్న గడ్డ ఇది. ఈ పోరాటంలో ఎందరో వీరులు నేలకు ఒరిగారు. ఈ ఉద్యమకారులు ఆశించింది తెలంగాణ బానిస సంకెళ్లు తెగి, స్వరాష్ట్ర సాధన సాధించడమనే ఒకే ఒక్క ఆకాంక్షతో ప్రాణాలను సమిధలు చేశారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధిస్తే తాము కోరుకున్న ఆశయాలు సిద్ధిస్తాయనే లక్ష్యంతో ప్రాణాలను తృణ ప్రాయంగా భావించి భవిష్యత్ తరాల కోసం నెత్తుటి దీపాలై వెలుగులు పంచారు. కానీ నయా నియంతల, కుట్రరాజకీయాల్లో, ఉద్యమ ముసుగులో దాగిన రాజ్యాధికార కాంక్షకుల దోపిడిలో వీరి ఉద్యమ త్యాగాలు కనమరుగు అయ్యాయి. ఈ కొత్త వెలుగుల నీడలో పోరాట యోధుల ఊసు మరుగయ్యింది. దశాబ్ధకాలం తరువాత తెలంగాణకు కొత్త వెలుగు వచ్చిందన్న ఆశ చిగురించింది. ప్రజలు కోరుకున్న తెలంగాణ సిద్ధించింది అన్న సంబరాలు తెలంగాణ ప్రజల గుండె చప్పుడై నినదిస్తున్నాయి. అదే క్రమంలో కొత్త ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు విషయంలో పెట్టిన నిబంధన పంటి కింద రాయిలా పరిణమించింది. ఈ గడ్డ మీద పుట్టిన బిడ్డలు తమ చదువులు మానుకొని, ఉద్యోగాల ప్రయత్నాలు వదులుకొని, కంచెలు దాటి, బుల్లెట్లకు ఎదురు నిలబడి, పోరాడిన సందర్భం ప్రతి తెలంగాణ బిడ్డ మరవని జ్ఞాపకం. ఒక తెలంగాణ బిడ్డను మరో తెలంగాణ పోలీసు చేయి చేసుకోలేక తుపాకీతో కాల్చుకున్న అరుదైన ఉద్యమ చరిత్ర తెలంగాణది. ఇక్కడ కానిస్టేబుల్ క్రిష్ణయ్య పై ఏ ఎఫ్ ఐ ఆర్ లేదని ఉద్యమకారుడు కాదని అందామా.. అమరుడు అసలే కాదని ముద్ర వేద్దామా..? తెలంగాణ ఉద్యమాన్ని కళ్లారా చూసి చలించి తన ఉద్యోగానికి రాజీనామా చేసిన డీఎస్పీ నళినిది త్యాగం కాదందామా ? ఆమె ఉద్యమంలో భాగం కాదని నిరూపిద్దామా.. గౌరవనీయులైన పెద్దలకు మేము ఈ లేఖ ద్వారా తమకు ఒక ప్రధాన విషయాన్ని విన్నవించే ప్రయత్నం చేయదలిచాము. “ తెలంగాణ ఉద్యమ కారుడు అంటే కచ్చితంగా కేసు నమోదై ఉండాలని, ఆరు హామీల్లో తెలంగాణ ఉద్యమ కారుడికి ఇచ్చే పథకాల విషయంలో కచ్చితంగా ఎఫ్.ఐ.ఆర్ నెంబర్ నమోదు చేయాలన్న నిబంధన ఉద్యమకారులను గుర్తించడంలో నిష్పాక్షికత కొరవడే అవకాశం ఉంది” అనే వాదన తెలంగాణ ఉద్యమ కారుల నుంచి వినిపిస్తోంది. గౌరవనీయులైన పెద్దలకు ఈ విషయంలో తెలంగాణ ఉద్యమకారుల పక్షాన ము విన్నవించే అంశం ఏమిటంటే... ఒక రాస్తారోకో లేదా ధర్నా జరిగే సందర్భంలో ఆయా ఉద్యమంలో లేదా, ఆయా పోరాటంలో ప్రధాన భూమిక పోషించే వారిని మాత్రమే అరెస్టు చేసి, కేసులు నమోదు చేస్తారే తప్ప ఉద్యమంలో పాల్గొన్న వారి అందరి పైనా కేసులు నమోదు చేయడం జరగదనేది పెద్దలకు తెలియంది కాదు. అదే క్రమంలో కేసీఆర్ నిరాహార దీక్ష సమయంలో ఖమ్మంలో సుమారు వందల మంది ఉద్యమకారులు రోడ్ల పై బైఠాయించారు, నిరసన తెలిపారు. అందులో కేవలం ఉ ద్యమకారులకు నాయకత్వం వహించే వారి పైనే కేసులు నమోదు చేసి అరెస్టు చేశారు. అరెస్టుల తరువాత ఆందోళన చేసిన వారిని ఉద్యమకారులు కాదని అనలేం. అదే విధంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ పిలుపుకు, ప్రొఫెసర్ కోదండరాం సార్ పిలుపుకు స్పందించి లక్షలాది మంది ఉద్యమకారులు సాగరహారం, మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేశారు. వీళ్లందరూ లాఠీలను తట్టుకొని, కంచెలను దాటి లక్ష్యాన్నీ చేరాలన్న దీక్షతో వచ్చారు. ఈ మిలియన్ మార్చ్ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల పై ఎందరి పై ఎఫ్ ఐ ఆమ్లు ఆయ్యాయో ప్రభుత్వం చెప్పగలదా ? అయితే ఒక్కరోజో లేదా రెండు రోజులో తెలంగాణ నినాదం కోసం జై కొట్టిన వారి గురించి మేము ప్రస్తావించదలుచుకోలేదు. అలా చెబితే వలస వాదకులకు వత్తాసు పలికిన రాజకీయ శక్తులను మినహాయించి, తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డ జై తెలంగాణ అని నిందించిన వాళ్లే. వాళ్లంతా ఉద్యమ కారులు అని గుర్తింలేం. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, తిండీ నీళు మాని, ప్రధాన ఉద్యమ కారులకు వెన్నుదన్నుగా నిలిచి, వాళ్ల వెంట నడిచి నిలిచిన వాళ్లను మరవకూడదు. వాళ్లు లేని ఉద్యమం లేదు. వాళ్లను కాదని ప్రధాన ఉద్యమ కారులు పొందే ప్రయోజనాలు నిష్ప్రయోజనం. అందుకే తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక తరపున మేము ఒక ప్రతిపాదన చేసి తమ దృష్టికి తీసుకొస్తున్నాం. తెలంగాణ ఉద్యమంలో క్రియా శీలక పాత్ర పోషించిన వారి వివరాలు ఆయా జిల్లాల్లో ఉ ద్యమ నేతలుగా ముందు నడిచిన వారి వద్ద ఉంటాయి. అంతే కాకుండా ఆయా ఉద్యమాల్లో పాల్గొన్న ఫోటోలు, వీడియోలు ప్రాతిపదికగా కూడా తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఎన్నికల మెనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమ కారులను గుర్తిస్తామనే హామీ ఉద్యమకారులందరినీ కొత్త ప్రభుత్వ ఏర్పాటు వైపు నడిచేలే చేసింది. అదే క్రమంలో ప్రభుత్వం ఏర్పాడ్డాక ఉద్యమకారులుగా గుర్తింపు పొందాలంటే ఎఫ్.ఐ. ఆర్ నమోదై ఉ ండాలనే నిబంధన ఆలోచింపచేసేదే కాక ఆచరణీయమైనది కాదని ఉద్యమ కారులు సర్వత్రా చర్చించుకుంటున్న విషయం. కాబట్టి ఉద్యమ కారులను గుర్తించేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించిన వారి అధ్యక్షతన కమిటీలు వేయించి, ఆధారాలను పరిశీలించి, నిజమైన ఉ 101ధ్యమా కార్డులకు గుర్తింపు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక తమకు విజ్ఞప్తి చేస్తోంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య మాట్లాడినారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు, కోయ వెంకటరమణ తీగల రాము, తోట వెంకటనారాయణ అశోక్ సింగ్, గుంటుపల్లి వీరబాబు రామాంజనేయులు, వడ్డే బోయిన వెంకటేశ్వర్లు, వడ్డెల్ల రాజేష్, తుడుం వీరబాబు, గడ్డం ఎల్లయ్య, కుర్రి ముత్తయ్య, కృష్ణమూర్తి, పి. లింగయ్య, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# నమిలె సాయితేజ జయంతి సందర్భంగా అనాదాశ్రమం లో అన్నదానం



రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :యాదగిరిగుట్ట మండలం చిన్నకందుకూరు కు చెందిన నమిలె సాయితేజ జయంతి సందర్భంగా వంగపల్లి లోని “అమ్మఒడి అనాదాశ్రమం”లో బుధవారం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా చిన్నకందుకూరు మాజీ సర్పంచ్ నమిలె పాండు మాట్లాడుతూ చిన్న వయసులోనే కుటుంబ సభ్యులను, స్నేహితులను విడిచి వెళ్ళిన సాయితేజ జ్ఞాపకాలు మా వెంటే ఉ ంటాయని ఆయన అన్నారు. నమిలె సాయితేజ జయంతి,వర్ధంతులను అనాదాశ్రమం లో జరుపుకుంటామని ఆయన తెలిపారు. “అమ్మఒడి అనాదాశ్రమానికి” మా వంతు సహాయ సహకారం అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్, సాయితేజ కుటుంబ సభ్యులు అఖిల, శ్రావణి,అనాథ ఆశ్రమ నిర్వాహకులు చింతకింది దివ్య, సాయితేజ మిత్రులు నమిలె అభిషేక్, శ్రీకాంత్, సాయికుమార్, రాజేష్ మనోహర్, మధు, బలరాం, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం విద్యార్థినులకు ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఇవ్వాలి

**బి ఎస్ పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని**

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :భువనగిరి పట్టణంలో దారుణం జరిగింది. పట్టణంలోని బీచ్ మహిళ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న కోడి భవ్య (15) గాదె వైష్ణవి(15) అనే ఇద్దరు విద్యార్థునులు హాస్టల్లో ఉరేసుకొని శనివారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డారని ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని బి ఎస్ పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మేడి ప్రియదర్శిని మాట్లాడుతూ సాయి కృప డిగ్రీ కళాశాల ఆవరణలో ఉన్న ఎస్సీ హాస్టల్ లో ఈ ఘటన చోటు చేసుకుందని విద్యార్థినులను కౌన్సెలింగ్ పేరుతో పి ఈ టి, వార్డెన్, ఆటో డ్రైవర్లు కలిసి నిబంధనలకు విరుద్ధంగా విచారణ చేసినారని అన్నారు. కనీసం విద్యార్థినుల తల్లిదండ్రులకు తెలియజేయలేదని ఈ ఘటన వారం రోజులుగా జరుగుతున్నప్పటికీ పై అధికారుల దృష్టికి సైతం తీసుకెళ్లలేదని అన్నారు. కౌన్సిలింగ్ పేరుతో విద్యార్థులు మనస్థాపానికి గురయ్యారని అన్నారు. జిల్లా కలెక్టర్ అధికారులు స్పందించకపోవడం కనీసం కుటుంబాలను వ రా మ ర్శి ం చ క పో వ డ ం అన్యాయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కుటుంబాలను




పూర్తిగా ఆదుకుని ఎక్స్రేషియా చెల్లించాలని అలాగే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# వరి పంట రోగని వారణపై రైతులకు అవగాహన కల్పించాలి

**రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి**

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :వరి పంట రోగాల భారిన పడి రైతాంగం తీవ్ర నష్టంలో ఉంటే వ్యవసాయ అధికారులు నిర్లక్ష్యం వ్యవహరించడం సరికాదని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి అన్నారు. స్థానిక కె.జే భవన్ లో జరిగిన రైతు సంఘం మండల కమిటి సమావేశంలో మాట్లాడుతూ రబీ సీజన్ ప్రారంభమై రెండు నెలలు అవుతుంది వరి రోగాల బారిన పడి ఎన్ని మందులు కొట్టినా కోలుకోవడంలేదన్నారు. వరి ఎర్రబడగానే రైతులు పురుగులమందు దుఖాణాల వద్ద వారు ఇష్టారితిగా ఇచ్చిన పురుగు మందు కొట్టడంతో రోగాలు తగ్గక పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందిపడుతున్నారన్నారు. ఏఓ,ఎఇఓ లు క్షేత్ర స్థాయి పరిశీలన చేసి పంట రోగాన్ని నిర్ధారణ చేసి రైతులకు తగిన సలహాలు,సూచనలు ఇచ్చి అవగాహన కల్పించకపోవడంతో పురుగు మందుల దుఖాణాలు ఇష్టారాజ్యంగా రైతులను మోసం చేస్తున్నాయన్నారు. జిల్లాలో 85 మంది ఎఇఓ 20 మంది ఏఓ లు ప్రతీ వ్యవసాయ అధికారి జిల్లాలోని 424 గ్రామాల విభజన చేసుకుని పంటల పరిశీలన చేయాలన్నారు. వచ్చిన రోగానికి సరియైన మందులు సూచించి నష్టనివారణ చర్యలు చేపట్టి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. రైతు అనేక ఇబ్బందులు పడుతూ వ్యవసాయ




సాగు చెస్తూ కనీస పంట దిగుబడి రాక నష్టపోయి అప్పులపాలై రోడ్డున పడుతున్నారని రైతాంగ సమస్యపై ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కమిటి సభ్యులు జల్లెల పెంటయ్య,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,రైతు సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు గన్నెబోయిన విజయభాస్కర్,బోయిని ఆనంద్,కందుల హనుమంతు,గాదె నరేందర్,చేగువేర తదితరులు పాల్గొన్నారు.

# కైతాలాపూర్ లో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కైతలాపూర్ ఫ్లైఓవర్ సమీపం లోని సమయం 12 గంటలకు గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం అతని వయసు అందాజా 50 నుండి 55 సంవత్సరాల వరకు ఉంటుందని ఏలాంటి ఆచూకీ తెలియక పోవడంతో మృతదేహాన్ని గాంధీ హాస్పిటల్ కి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.



# ఆర్టీఐ రక్షక్ టీం ఆధ్వర్యంలో కురెళ్ళ విఠలాచారికి ఘనంగా సన్మానం

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :యాదాద్రి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత డా.కూరేళ్ల విఠలాచార్య ని ఆర్టీఐ రక్షక్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్టీఐ సతీష్ మరియు సంస్థ సభ్యులు ఆచార్య కూరేళ్ల గ్రంథాలయం నందు సన్మానించడం జరిగింది. ఆర్టీఐ సతీష్ మాట్లాడుతూ గురువులు కూరేళ్ల విఠలాచార్య మా సొంత గ్రామం కావడం ఎంతో సంతోషంగా ఉన్నదన్నారు. తెలుగు రచయిత, విశ్రాంత ఉపన్యాసకులు, సామాజిక వేత్త, ఆచార్య కూరేళ్ల గ్రంథాలయ స్థాపకుడు. సాహిత్యమే ఊపిరిగా ఐదు దశాబ్దాలుగా రచనలు సాగిస్తున్నాడు. కవిగా 22 పుస్తకాలను వెలువరించిన విఠలాచార్య, పదవీ విరమణ అనంతరం తన స్వగ్రామంలోని తన గృహంలో సుమారు రెండు లక్షల గ్రంథాలతో గ్రంథాలయం ఏర్పాటు చేశాడు. కలలను నిజం చేసుకోవడానికి వయస్సు అడ్డుకాదని 86 సంవత్సరాల కూరేళ్ల విఠలాచార్య మనందరికీ ఆదర్శం అన్నారు. ఇప్పుడున్న యువత విఠలాచార్య ని ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని వారు



కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ రక్షక్ సభ్యులు రోశనగరి యాదయ్య, కళ్లెం ధర్మనీల, కోట సుధాకర్, కొండ మల్లేశం, లవణం ఉపేందర్, సిరా మహేష్, గంధమల్ల శ్రీనివాస్ , రవి, రమేష్, శ్రీకాంత్ ,ఆవనగంటి స్వామి, తాటిపాముల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# భవిష్య భారత్ ఉచిత ఆర్మీ శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్





సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ ఫిబ్రవరి 07 వాస్తవ తెలంగాణ న్యూస్
: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మనూర్ మండలం పరిధిలో రాయిపల్లి లోని భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్మీ సంభందిత ఉచిత శిక్షణను జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్ర శేఖర్ సందర్శించారు. శిక్షణ వివరాలను మరియు అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం అభ్యర్థులకు "జీవితంలో మంచి స్థాయిలో ఉండే విధంగా కష్టపడాలని, అందరూ విజయం సాధించాలని" తెలిపారు. ఈ కార్యక్రమంలో భవిష్య భారత్ సభ్యులు జహంగీర్, మాజీ సైనికులు బస్వరాజ్, అసద్, జహీర్ , గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పంట నమోదును త్వరగా పూర్తిచేయాలి

కూసుమంచి వాస్తవ తెలంగాణ ఫిబ్రవరి 7: ఈరోజు కూసుమంచి మండలంలోని పాలేరు గ్రామంలోని పలు వ్యవసాయ క్షేత్రాలను జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి విజయనిర్మల పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏఈవోలు పంట నమోదును త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. వరిలో ప్రస్తుతం అగ్గి తెగులు మరియు కాండం తొలిచేపురుగు ఉధృతి ఎక్కువగా ఉందని వాటి నివారణకు సరైన చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. అదేవిధంగా మోతాదుకు నుంచి ఎరువులను వాడరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రవితేజ మరియు వంశీకృష్ణ పాల్గొన్నారు.



# పలు గ్రామాల్లో రహదారులు పరిశీలించిన ఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేషయ్య

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ ఫిబ్రవరి 07 వాస్తవ తెలంగాణ న్యూస్:
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నాగల్గిద్ద మండల పరిధిలోని బుధవారం నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి ఆదేశాల మేరకు ఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేషయ్య నారాయణఖేడ్ టు అవుదాపూర్( జె ) రోడ్డు సర్వే చేయడం జరిగినది. కర్జ్ గుత్తి. ఎస్.గి. జె గౌడుగామా .కారముంగి. నుండి మోర్గి. మోడల్ స్కూల్ కావాలని ఎమ్మెల్యే కోరడం జరిగినది అందుకు ఈ రోడ్డు రూట్ సర్వే చేయడం జరిగినది ఎంపీటీసీ సంతోష్ అనిల్ పాటిల్. కారమంగి సర్పంచ్ గుండురావు పాటిల్ డిఎం గారు వెంట మార్కెటింగ్ చెల్లించార్జి పాండు. నెహ్రూ. తదితరులు వెళ్లడం జరిగినది.



# గుండెపోటుతో ఆటో డ్రైవర్ మృతి

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ ఫిబ్రవరి 07 వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామానికి ఒక నిరుపేద కుటుంబానికి చెందిన చాకలి మారుతి గత వారం రోజు క్రితం గుండె పోటు రావడం చికిత్స కోసం హైదరాబాద్ ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తుదిశ్వాస విడిచారు.అనంతరం గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత యువకులు మాట్లాడుతూ... అతను గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత యువకులు చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ చిరునవ్వుతో పలకరింపుతో ఉండే వాడు అని అలాంటి వ్యక్తి ఇప్పుడు మా మధ్యలో లేకపోవడం అనేది చాలా బాధాకరం అని పేర్కొన్నారు



# అన్నపూర్ణ సొసైటీలో ఉన్నది సంక్షేమ భవనం కాదు సామాజిక భవనం- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి:గౌతమ్ నగర్ డివిజన్ పరిధి లోని అరుణ పూర్ణ సొసైటీలో ఉన్న కమ్యూనిటీ హాలు సంక్షేమ భవనం కాదని ప్రజలకు ఉపయోగపడే సామాజిక భవనమని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. అన్నపూర్ణ సొసైటీలో ఉన్న కమ్యూనిటీ హాలు భవనాన్ని అన్నపూర్ణ సోసైటీ వారు ఇటీవల తమదేనని తెలిపారు విషయం తెలుసుకున్న కాలనీ మహిళలు మరియు వాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లగా అది ప్రజలకు ఉపయోగపడే భవనమని ఈ విషయాన్ని మల్కాజిగిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి దగ్గరికి తీసుకెళ్లారు బుధవారం కాలనీ మహిళలు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి ఈ కలిశారు సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కమిటీ హాల్ సొసైటీ కి కాదని సామాజిక భవనం లోని ప్రజలు దాన్ని ఉపయోగించుకోవచ్చు అని తెలిపారు



# పాలేరు రిజర్వాయర్ నందు చేప పిల్లలు విడుదల చేసిన ఎంపీపీ శ్రీనివాస్

కూసుమంచి వాస్తవ తెలంగాణ ఫిబ్రవరి :పాలేరు రిజర్వాయర్ చెర-ువులో చేప పిల్లలు పోసిన ఎంపీపీ కూసుమంచి మండలంలోని పాలేరు రిజర్వాయర్ చెరువులో ఈరోజు కుసుమంచి మండల ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్ చేప పిల్లలను విడుదల చేశారు ఈ కార్యక్రమంలో ఫిషర్ అధికారి చాముండేశ్వరి, ఎంపీడీవో, రమాదేవి, ఎమ్మార్వో సంపత్ కుమార్, సి డి సి మాజీ చైర్మన్ జూకూరి గోపాల్ రావు, ఎంపీటీసీ సభ్యులు మాదాసు ఉపేందర్ రావు, గట్టు సింగారం మాజీ సర్పంచ్ చాట్ల పరశురాం, కొండ మహిపాల్, మత్స్యశాఖ అధికారులు మత్స్యశాఖ సొసైటీ సభ్యులు ఉపెందర్, కార్యదర్శి కొండలు, గ్రామస్తులు పలువురు అధికారులు పాల్గొన్నారు.



# ప్రతినిత్యం వ్యాయామంతో పాటు క్రీడలు ప్రాముఖ్యం

**ఖేఢ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి**

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ ఫిబ్రవరి 07 వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా నారాయ-ణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో తహశీల్దార్ మైదానంలో
సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 285 వా జయంతి ఉత్సవాల సందర్భంగా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నారాయ-ణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి పాల్గొని వారికి చేతుల మీదుగా క్రికెట్ పోటీలను ప్రారంభించారు.అనంతరం ఖేఢ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ... క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దృఢత్వానికి ఎంతో ఉపయోగపడతాయని క్రీడాకారులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖేఢ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి మరియు డీసీసీ ప్రధాన కార్యదర్శి పి చంద్రశేఖరరెడ్డి మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు సుధాకర్ రెడ్డి, కార్యక్రమం నిర్వాహకులు బంజారా సేవాలాల్ సంఘవ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు రమేష్ చౌహాన్ మరియు సంఘం బాధ్యులు క్రికెట్ టోర్నమెంట్ మేనేజ్మెంట్ కమిటీ లక్ష్మణ్ మరియు జైపాల్ రమేష్ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం నిర్వాహకులు మ్యాచ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, ఖేఢ్ డీఎస్పీ వారికి ధన్యవాదములు తేదీ 13వ తారీకు నాడు ఫైనల్ మ్యాచ్ ఉంటుంది అని టోర్నమెంట్ నిర్వాహకులు ఈ సందర్భంగా తెలియజేశారు.



# పాఠశాల విద్యార్థులకు పాలు పండ్లు పంపిణీ చేసిన రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటిశ్రీనివాస్ రెడ్డి సమ్మం



వాస్తవ తెలంగాణ ఫిబ్రవరి 8:ఖమ్మం జిల్లా రూరల్ మండలం వెంకటగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థిని, విద్యార్థులకు పండ్లు పంపిణీ కార్యక్రమంలో రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలను గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు.స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణం తో పాటు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పాఠశాల కు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని నియోజకవర్గంలో ప్రతి పాఠశాల కు స్వచ్ఛమైన మంచినీటి ని అందించేందుకు ప్రణాలికను రచిస్తున్నామని ఆయన అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఆకస్మికంగా తనిఖీ చేస్తామని పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

# గ్రామ సభ కార్యక్రమంలో పంచాయతీ ప్రత్యేకఅధికారి ఎంపీడీవో రాజశేఖర్

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ ఫిబ్రవరి 07 వాస్తవ తెలంగాణ న్యూస్ : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నాగల్గిద్ద మండలపరిధిలోని కారముంగి గ్రామంలో బుధవారం గ్రామ సభ నిర్వహించారు.ఈ గ్రామ సభ కార్యక్రమంలో గత నాలుగు రోజులుగా క్రితం ప్రభుత్వం గ్రామానికి ప్రత్యేక పంచాయతీ అధికారి మండల ఎంపీడీవో రాజశేఖర్ పాల్గొన్నారు.అనంతరం వారికి గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత యువకులు శాలువాతో సన్మానిస్తు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనిత గుందేరావు సీనియర్ టీఆర్ఎస్ పార్టీ నాయకుడు ప్రలద్ గౌళి నందు పాటిల్ చెంద్రశేకర్ గురునాథ్ నర్సింలు కాషినత్ దేగాంబర్ సిద్దప్ప సంగ్షెట్టి శతప్ప గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత యువకులు తదితరులు పాల్గొన్నారు.



# తీర్థాల జాతరపై సమీక్ష సమావేశంలో పాల్గొన్న గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటిశ్రీనివాస్ రెడ్డి



ఖమ్మం వాస్తవ తెలంగాణ ఫిబ్రవరి 7 :ఖమ్మం జిల్లా బుధవారం ఖమ్మం రూరల్ మండలం తీర్థాల సంగమేశ్వర స్వామి ఆలయంలో మార్చి 7 నుండి మార్చి 11 వరకు జరగబోవు తీర్థాల జాతర ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ శ్రీ వి.పి. గౌతమ్ గారితో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించిన రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు

# గుట్టును కాపాడిన ఘనత మాజీ మంత్రి ఎర్రబెల్లిదే

**- కాంగ్రెస్ నాయకులు చౌకబారు మాటలు ఆపాలి**
**:జెడ్పీటీసీ పల్లా సుందర్ రామ్ రెడ్డి**



దేవరుప్పుల ( వాస్తవ తెలంగాణ )దేవరుప్పుల మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి మాట్లాడుతూ. మండల పరిధిలోని కడవెండి సమీపంలోనివాన కొండయ్య గుట్ట 2023లో మాకు క్వారీ పర్మిషన్ వచ్చిందని కొందరు హనుమకొండ నుండి హైదరాబాద్ నుండి కొందరు కాంట్రాక్టర్లు క్వారీ పర్మిషన్ తెచ్చుకున్నామని అక్కడికి వచ్చి హడావిడి చేయబోతే అక్కడ ఉన్న బి ఆర్ఎస్ పార్టీ సర్పంచులు వాన కొండయ్య గుట్ట పైకి వెళ్లి ఇది దేవుని గుట్ట అని ఇక్కడ పొలాలు ఉన్నాయని చెప్పి ఆపడం జరిగింది . అప్పుడు ఉన్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు తెలియజేయడం జరిగింది వారు రెండు మూడు దఫాలుగ సిఎస్ కి పర్సనల్గా కలిసి వారు లెటర్ ప్యాడ్ పై పర్మిషన్ క్యాన్సిల్ చేయాలని లెటర్ పెట్టడం జరిగింది . అది మీ అందరికీ తెలుసు. కడవెండి బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు అక్కడున్న ప్రజలు పోయి దాన్ని ఆపితే 14 మందిపై బిఆర్ఎస్ పార్టీ నాయకుల మీద కేసులు పెట్టడం జరిగింది ఈ కేసు కోర్ట్ల కూడా నడుస్తుంది. ప్రభుత్వం పోయింది మాజీ మంత్రి దయాకర్ రావు కూడా లేరు ఇప్పుడైనా మీరు మీటింగ్ పెట్టి దేవరుప్పుల చౌరస్తాలో టైం పాస్ చేస్తున్నారు మీ చేతులు అధికారం ఉంది వాన కొండయ్య గుట్ట క్యాన్సల్ చేస్తే బాగుంటుంది . లేకపోతే మేము కూడా రౌండ్ టేబుల్ సమావేశం అతి త్వరలోపెట్టబోతున్నాం . వాన కొండయ్య గుట్ట దగ్గరికి వచ్చి ఇబ్బంది పెడితే ప్రజలు తిరుగుబాటు చేయడం తప్పదని ప్రజా సంఘాలు సిపిఎం ఎమ్మార్పిఎస్ బి ఎస్ పి వారితోనే కూర్చొని వారితో కూడా రౌండ్ టేబుల్ సమావేశం ఉమ్మడి కార్యాచరణ దేవరుప్పుల మండలం నుంచి అన్ని పార్టీలతోటి అన్ని ప్రజాసంఘాల తోటి ఏర్పాటు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల రాజకీయాల లబ్ది కోసం అధికారంలో ఉన్న విషయం మరిచి పోయినమ్మి చౌకబారు మాటలు ఆపాలని అన్నారు. ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యే క్వారీ పర్మిషన్ రద్దు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో. బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ , మాజీ మండల అధ్యక్షుడు మల్లేష్, ప్రధాన కార్యదర్శి చింత రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రామ్ సింగ్, మండల అధికారి ప్రతినిధి హనుమంతు , మండల పార్టీ ఉపాధ్యక్షుడు మడికొండ ఎల్లయ్య, జోగు సోమ నరసయ్య, ఆలకుంట్ల యాదగిరి , తాటిపల్లి మహేష్ ,కాశ బోయిన మల్లేష్, వర్రే భూస్వామి, కారు పోతుల యాదగిరి గౌడు, గడ్డం రాజు, వంగ అర్జున్ , జక్కుల కుమార్, చింత శేఖర్ , సామ్రాట్, సజీవ , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# కెవిపిఎస్ ఆద్వర్యంలో రమాబాయి అంబేద్కర్ 126వ జయంతి వేడుకలు

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ ఫిబ్రవరి 07 వాస్తవ తెలంగాణ న్యూస్:త్యాగానికి ప్రతిరూపం రామారావు అంబేద్కర్, దేశం గర్వించదగ్గ గొప్ప త్యాగశీలి అని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ అన్నారు రమాబాయి అంబేద్కర్ 126 జయంతి సందర్భంగా నేడు సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కెవిపిఎస్ సంఘం ఆఫీస్ లో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది.ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ మహానీయులు అంబేద్కర్ జీవిత భాగస్వామి అయిన రమాబాయి కడుపేదరికంలో జీవితం గడిపి నలుగురు సంతానంలో ముగ్గురు పిల్లలు హాస్పిటల్ కు చూపించేస్థితి లేక చనిపోతే దేశంలో కోట్లాదిమంది పిల్లలు మన పిల్లలే చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ గారికి అండగా నిలిచింది అన్నారు. ఆయన చదువు కోసం ఎంతో తపన పడిన ఫలితంగా ప్రపంచ మేధావిగా ఖ్యాతి గడించారు. భారతదేశంలో ఉన్న నిచ్చిన మెట్ల కుల వ్యవస్థకు, మనువాదనికి వ్యతిరేకంగా అంబేద్కర్ గారు చేసిన మహా ఉద్యమాలకు చేదోడు వాదోడుగా నిలిచారు త్యాగాలకు ప్రతిరూపం రమాబాయి అంబేద్కర్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ అధ్యక్షుడు అశోక్, సిఐటియు



జిల్లా కార్యదర్శి సాయిలు, నాయకులు యాదగిరి,బాబురావు, కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షులు రమేష్ గౌడ్, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్ నాయకులు శ్రీనివాస్, దత్తు,వాణి, రవి కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028